శ్రీ మద్భగవద్గీత
వ్యాఖ్యాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు
పంచమ ముద్రణము: వెల రూ 4-0-0
(ప్యాకింగు, పోస్టేజి రూ 0-9-0)
సంస్కృత మూలము శ్రీ శాంకరభాష్యము నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్య విశేషార్థ వివరణలుగల 400 పుటల గ్రంథము, గీతాధ్యయనము చేయువారికి విక్కలి ఉపయుక్తమైనది. శ్రద్ధగల వైనము.
మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,
7, తంబుచెట్టి వీధి — జి. టి. మదరాసు

ఆంధ్రపత్రిక

317539

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త. వేటూరి ప్రభాకరశాస్త్రి,
తెలుగుదనము, తెలుగు సంప్రదాయాలు, తెలుగుభాష అవతరించిన విధము తెలుగు తేటదనము, తెలుగు కవితాపారమ్యము శాస్త్రిగారి పాతిక ముప్పయి సంవత్సరాల సాహిత్య కృషి ఇందులో మూర్తీభవించి యున్నది. వెల రు. 3/- తపాలాఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల,
తపాలాపెట్టె 212, మద్రాసు.

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol 36 No 180 MONDAY 3rd OCTOBER 1949 వెలఒకఅణా } Founder: K.NageswaraRao

చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వ స్థాపన

అధ్యక్షుడు మోసీటుంగ్ ప్రకటన

మొదటి ప్రధానిగా చూ ఎన్‌లై నియామకం



ప్రధాని చూ ఎన్‌లై

పాంగై, అక్టోబర్ 1 అక్టోబర్ 1 శనివారం పాయంత్రం గం. 3-15 లకు చైనా ప్రజాస్వామిక రిపబ్లిక్ స్థాపన జరిగినట్లూ కేంద్ర ప్రజాప్రభుత్వం యేర్పడినట్లూ, చైనా నూతన ప్రజా ప్రభుత్వాధ్యక్షుడు మావ్‌ట్సే-టంగ్ ఈ వేళ పీపింగ్‌లో యేర్పాటు చేయబడిన బహిరంగసభలో ప్రకటించారు. ఈ ప్రకటన చైనా ప్రజలందరికీ బ్రాడ్‌కాస్టు చేశారు.

'చైనా విముక్తికొరకు మనం జరిపిన సంగ్రామం ప్రధాన విజయాన్ని సాధించి పోయింది' అని ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఆప్రకటనలో ప్రభుత్వ స్థాపనకొరకు ప్రజాప్రతినిధుల సలహా సంఘంవారు నిర్వర్తించిన కార్యక్రమాన్ని వివరించారు.

చైనా కమ్యూనిస్టులలో, విదేశ వ్యవహార దక్షుడు చౌ. ఎన్. లెయ్ గారిని ప్రధానిగానూ విదేశాంగ మంత్రిగానూ నియమించారు.

విదేశప్రభుత్వాల కన్నిటికి ఇలా ఆ ప్రకటనలో తెలియజేశారు.

చైనా ప్రజాస్వామిక రిపబ్లిక్‌లో ప్రజల కందరకూ ప్రాతినిధ్యం వహించుతూ, ధర్మసమ్మతముగా నెలకొల్పబడిన ఈ నూత్న చైనాప్రభుత్వము, సమానత్వమూ, పరస్పర సహకారమూ, పరస్పర గౌరవము మొదలగు ప్రధానసూత్రముల నంగీకరించి తమతోడిపాత్రునకు ఇచ్ఛగించుతున్న యే ప్రభుత్వముతో చైనా, రాజ్యాంగ సంబంధములను పెంపొందించుకొనుటకు సిద్ధంగావున్నారు. అట్టివారు, ఈ ప్రభుత్వమునకు ఈ ప్రాంతముపైగల అధికార ప్రతిపత్తులనూ, సార్వభౌమత్వమునూ గుర్తించవలసివుంటుంది.

ప్రభుత్వంలో నియమితులైన యితర అధికారులు

నూత్న చైనాఅధ్యక్షులు మావ్‌ట్సే-టంగ్ గారిని ప్రజా విప్లవ సైనికమండలికి కూడా అధ్యక్షులుగా యెన్నుకున్నారు.

జనరల్ చూటెహ్‌ను కమ్యూనిస్టు సర్వసేనానిగా ఖాయం చేశారు. చెన్-చున్ ప్రజాన్యాయస్థానపు ప్రధాన న్యాయాధిపతి లోజంగ్-హూఅన్ ప్రభుత్వ ప్రధాన న్యాయవాది

పీపింగ్‌లోవున్న ప్రాచీన రాజప్రాసాదం ముందు యేర్పాటు జరిగిన ఈ బహిరంగసభలో 20,000 ప్రజలు పాల్గొనట్లూ, ప్రకటన చదివి వినిపించగానే జయజయారావాలు చేసినట్లూ పీపింగ్ రేడియో కడచిన రాత్రి ప్రకటించింది

ఈ ప్రకటన చేసిన అనంతరం రెండు పసుపు పచ్చ నక్షత్రాలు చిత్రించబడివున్న నూతన చైనా యెర్రజెండాను యెగుర

(4-వ పేజీ చూడుడు)

రష్యాకుఅణురహస్యం తెలియడంవల్లయుద్ధప్రమాదం తొలగిపోవచ్చు

పండిట్ నెహ్రూ నమ్మకం

తనఅమెరికాపర్యటనగురించి ప్రధానమంత్రి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 1: "రష్యాకు అణుశక్తిరహస్యం తెలియటంకంటే, లేనిపోని భయభ్రాంతులు వ్యాపించటంవల్ల యెక్కువ ప్రమాదం జరుగుతుందని ప్రపంచం ఆందోళన చెందవలసి వుంది. రష్యాకు అణు రహస్యం తెలియడంవల్ల యుద్ధప్రమాదం తొలగడానికి మార్గం ఏర్పడుతుందని నే ననుకుంటున్నాను. యుద్ధమువల్ల యేర్పడగల ప్రమాదం మరింత బీభత్సరూపంలో కనుపించినకొద్దీ, ప్రజలు యుద్ధానికి దిగటంలోగల అవివేకాన్ని గుర్తించటానికి సావకాశంయేర్పడుతుంది. అయితే ప్రజలు సర్వథాయుక్తాయుక్తవివేకంతో ప్రవర్తించగలరని ఆశించటానికి అవకాశం లేదు. ప్రపంచజాతుల యందు వ్యాపించుతున్న లేనిపోని గుడ్డిభయాన్ని గురించే నే నిప్పుడు ఆందోళన చెందుతున్నాను." అని ప్రధాని నెహ్రూ శనివారంనాడు అమెరికాకు బయలుదేరనున్న సందర్భంలో పత్రికా విలేఖరితో అన్నారు.

రష్యాకు అణుశక్తి రహస్యం తెలియటంవల్ల ఈ విషయమై ప్రజలు ఇంకా సమగ్రంగా యోజన చేయటానికి సావకాశం కలిగింది. ఎట్టి విపత్కాలం సంభవం సంభవించటానికి సావకాశం వున్నదో ఇప్పుడు విస్పష్టంగా తెలుసుకోగలుగుతారు. ఆ విధంగా యుద్ధప్రమాదం తొలగటానికి సావకాశం కలుగవచ్చు. రష్యానుంచి వచ్చిన ఈ వర్తమానంవల్ల నాకేమీ ఆశ్చర్యం కలుగలేదు ఈవార్త ప్రధానమైనదే అయినా తప్పనిసరిగా యెప్పుడో ఒకప్పుడు రావలసి వున్నదే అన్నారు.

ప్రధాని నెహ్రూ రేపటి గురువారం అమెరికాకు బయలుదేరుతున్నారు. తాను సామన్యస్థ రాయబారిగా అమెరికా వెడుతున్నానన్నారు.

వాషింగ్‌టన్‌లో తాను చర్చించవలసిన సమస్యలు చాలా వున్నయ్. ఆ సావకాశంకోసం చాలా రోజులుగా యెదురు చూస్తున్నాను అన్నారు.

తాని తన పర్యటనకు గల రాజకీయ ప్రాధాన్యతలను మాత్రం వివరించటానికి నెహ్రూ నిరాకరించారు.

కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి ఆసియా కూటమిని యేర్పాటుచేసే విషయమై చర్చించుతారా అన్న ప్రశ్నకు సమాధానంగా నెహ్రూ 'ఇది చాలా చిక్కు విషయం' అని మాత్రం సమాధానం చెప్పారు.

'అట్లాంటిక్ ఒడంబడిక పద్ధతుల ననుసరించి పసిఫిక్ ఒడంబడికను యేర్పాటు చేయటానికి సావకాశమున్నదా? అన్న

(4 వ పేజీ చూడుడు)

యుగస్లావియాపట్ల సోవియట్ విధానం సమితిప్రణాళికకు విరుద్ధం

ఒడంబడికను రద్దుచేయడంవల్ల కలిగే ఫలితాలకు రష్యాదే బాధ్యత అని టిటో హెచ్చరిక

బెల్‌గ్రేడ్, అక్టోబరు 1. యుగోస్లావియా సరిహద్దులచుట్టూ రష్యా తన సైన్యాలను మోహరించడమూ, యుగోస్లావియాతో లోగడ చేసుకున్న మైత్రి ఒడంబడికను తెగతెంపులు చేసుకోవడమూ ఈ రెంటివల్ల మున్ముందు అవాంఛనీయమైన ఫలిత పర్యవసానాలు ఏమైనా సంభవించినట్లయితే, దానికి రష్యాయే పూర్తిగా బాధ్యతవహించవలసి ఉంటుందని మార్షల్ టిటో ఈవేళ రష్యాకు హెచ్చరిక చేసెను.

బెల్‌గ్రేడ్‌లోని సోవియట్ రష్యా ప్రతినిధికి యుగోస్లావియా ప్రభుత్వం ఈ వేళ ప్రొద్దున 11 గంటలకు పైవిధంగా ఒక లేఖ అందజేసినది, దురాక్రమణ వాంఛతో రష్యా యుగోస్లావియా మీద ఒత్తిడి తీసుకొనివచ్చిందనీ, ఐక్యరాజ్య సమితి ప్రణాళికను భగ్నపరచి ప్రపంచ శాంతికి ముప్పుతెచ్చిందనీ, యుగోస్లావియా ప్రభుత్వం ఆ లేఖలో ఆరోపణ చేసింది. చిన్నజాతుల అంతరంగిక వ్యవహారములలో రష్యా జోక్యం కల్పించుకోదని స్టాలిన్ 1941 లో హామీఇచ్చెననీ, కాని రష్యా ప్రస్తుతం అవలంబిస్తున్న విదేశాంగ విధానం ఆ హామీకి పూర్తిగా వ్యతిరిక్తంగా ఉన్నదనీ, యుగోస్లావియా ప్రభుత్వం ఆ లేఖలో అధిక్షేపించింది

"యుగోస్లావియాపట్ల రష్యా సాగిస్తున్న అసామరస్య చర్యలవల్ల దుష్ఫలితాలు ఏమైనా ఏర్పడినట్లయితే, రష్యా అది తన స్వయంకృతాపరాధంగానే పరిగణించుకోవలసి ఉంటుంది. రష్యా యుగోస్లావియాతో మైత్రి ఒడంబడికను రద్దుచేయడంవల్ల ప్రపంచంలోని యుద్ధకాముకులందరికీ ఇదివరకు ఎన్నడూలేని ప్రోద్బల ప్రోత్సాహాలు లభించినవి, అంతర్జాతీయ సహకారానికీ, ప్రపంచశాంతికీ మర్మవిచ్ఛేదకమైన ఘాత తగిలింది యుగోస్లావియా ప్రభుత్వం తనకూ రష్యాకూ వచ్చిన వివాదము రాయబారాల ద్వారా పరిష్కరించుకోవడానికి సంసిద్ధంగా ఉన్నట్లు అనేకసార్లు తెలిపినప్పటికీ రష్యా ఆ మాటలను పరకుగొనకుండా మైత్రి ఒడంబడికను రద్దుచేసింది అయితే రష్యా కొంతకాలంనుంచి యుగోస్లావియా యెడ అవలంబిస్తున్న వైఖరినిబట్టి, మైత్రి ఒడంబడిక రద్దుచేయబడుతుందని మేము ఇదివరకే ఊహించాము. యుగోస్లావియా ప్రజలను ఎలాగైనా ఒత్తిడిచేసి లొంగదీసుకోవడమే ఈ ఒడంబడికను రద్దుచేయడంలో రష్యా ఉద్దేశం ఒడంబడికను

2 వ పేజీ చూడుడు)

భారతదేశంలోని విదేశీస్థావరాలు

సోషలిస్టుపక్షం హెచ్చరిక

బెంగుళూరు, అక్టోబరు 1 స్వదేశ సంస్థానాలకన్న గూడా భారతదేశం అభివృద్ధిని ఆటంకపరుస్తున్నది విదేశీయుల చేతుల్లోవుంటున్న స్థావరాలను అంటూ భారతసోషలిస్టుపార్టీ ఆ స్థావరాలలోనుంచి, వారిని వెళ్ళగొట్టటం అత్యావశ్యకమని నేడు ఉద్ఘాటించింది

ఈ విషయంలో భారతప్రభుత్వ కర్తవ్యాన్ని గూర్చి వివరిస్తూ వారు అంతర్జాతీయమైన గౌరవమర్యాదలను పాటించి న్యాయప్రాంతాలనుంచి ఫ్రెంచివారిని, పోర్చుగీసువారిని నైతొలగవలసిందిగాకోరడం సమంజసమని అన్నారు.

సోషలిస్టుపార్టీవారు మాత్రం ఇదివట్టి రాజకీయ తంత్రానికి మాత్రమే సంబంధించిన విషయం కాదని, ఆ ప్రాంతపు ప్రజలుగూడా విప్లవం లేవదీయవలసి వుంటుందని, అట్లా చేయడం వారి జన్మహక్కని, అటువంటి విప్లవాలు గనుక అక్కడవస్తే భారత ప్రజానీకం వారికి తప్పకుండా సహాయం చేసి తీరాలని తమ విధానాన్ని స్పష్టంచేశారు

భారత సంస్థానాల స్వరూప స్వభావాను మార్చడంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని హర్షిస్తూ, వారు అంతటితో ఆగడం మంచిదికాదని, ఈ సంస్థానాల నన్నింటిని భాషా ప్రయుక్తంగా విభజించి ఆయా భాషారాష్ట్ర భాగాలతో కలిపివేయడం ఔచిత్యవంతంగా వుంటుందని సోషలిస్టుపార్టీవారు అన్నారు.

టిటోపై హత్యాప్రయత్నం

ట్రీస్టి, అక్టోబరు 2. యుగోస్లావియాలో కోమిన్ఫారంవారు టిటోను హత్యచేయడానికి సాగించిన ప్రయత్నం గురించి తొలిసారి నిన్నసాక్ష్యం లభించింది. టిటోను హత్యచేయడానికి ప్రయత్నించి ఎరిస్టయిన స్థానికకమ్యూనిస్టులకు గురించి పోలా అనే యుగోస్లావు నౌకాస్థావరంనుండి వార్తవచ్చింది. టిటో అంగరక్షకులు సకాలంలో బాంబును చూడడంవల్ల ఈ ప్రయత్నం విఫలమయింది. ఈ సంఘటన ఆగస్టులో జరిగింది త్వరలోనే ఈ విషయమై విచారణ జరిగి కొంతమంది ప్రఖ్యాతవిదేశీ కోమిన్ఫారం అధికారులు నిందితులుగా పేర్కొనబడవచ్చు. ఇప్పుడు అరెస్టయిన వారిలో ఇద్దరు స్థానికకమ్యూనిస్టు నాయకులనీ, కుట్రకు కారకుడు విట్టోరియో విడాలీ అనే ట్రీస్టి కమ్యూనిస్టునాయకుడనీ తెలుస్తున్నది

యూరపు కమ్యూనిస్టు అగ్రగణ్యులలో ఒకడైన విడాలీ, టిటోను యుగోస్లావియాలోని శత్రులు నిర్మూలిస్తవని జానుమూపంలోనే తనతో చెప్పినట్లు గ్లోబు విలేఖరి చెబుతున్నాడు

కోమిన్ఫారం దూతలు అనేకమాపాలుగా యుగోస్లావియాలో ప్రవేశించి ఇటాలియను కమ్యూనిస్టులను కలుసుకొంటున్నారు పూర్వం ఇటలీకింద ఉండిన ప్రాంతాలలో ఉన్న తాధికారులను ఇటాలియను కమ్యూనిస్టులకివ్వక ఇతరుల కిస్తున్నందుకు టిటోపై ఇటాలియను కమ్యూనిస్టులకు "గుర్రు"గా ఉన్నది.

సైనిక విన్యాసాలు

బెల్‌గ్రేడ్, అక్టోబరు 2. సెర్బియాలో, బెల్‌గ్రేడుకు దక్షిణంగా, యుగోస్లావియా సేనలు రెండు రోజుల పాటు విస్తృతమైన విన్యాసాలు చేసినవి ఈ విన్యాసాలు పూర్తిఅయిన సందర్భంలో అక్కడి పత్రికలు టిటో రష్యాకు చేసిన హెచ్చరికను బలపరుస్తూ, ఇప్పుడున్న తీవ్రపరిస్థితి విషమించినట్లయితే దానికి రష్యనులే బాధ్యులని అన్నవి.

ఈ సైనిక విన్యాసాలను టిటోతోబాటు జేకీయశాఖామంత్రీ, అలెగాండరు రాంకోవిచ్ అనే మరొక రాజకీయ వేత్తా సందర్శించారు.

యుగోస్లావియా సైన్యం యుద్ధానికి గాని, యుద్ధాన్ని ఎదుర్కొనడానికి గాని సర్వసిద్ధంగా ఉన్నట్లు విన్యాసాలు రుజువు చేసినవట.

రష్యను సైనికబలాలు చూసి భయపడిన యుగోస్లావియా ప్రజలకు ధైర్యం చేకూర్చడానికిగాను ఈ విన్యాసాలు ఏర్పాటు చేయబడ్డట్టు భావించబడుతున్నది (గ్లోబ్.)

భారతదేశానికి సహాయం

బ్రిటన్, అమెరికా విదేశాంగమంత్రుల ఒప్పందం: స్పెయిన్ విషయంలో కొత్తవిధానం

లండన్, అక్టోబరు 1. వీలైనన్నివిధాలా, ఇండియాకు ఆర్థికంగా సహాయం చేయాలని, అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్, బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ ఒక ఒప్పందానికి వచ్చారు. ఇటీవల వాషింగ్టన్‌లో జరిగిన సంప్రదింపుల పర్యవసానంగా యీ ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది.

దూరప్రాచ్యంలో కమ్యూనిజాన్ని ప్రతిఘటించుటకు, ఇండియా, చాలా బలీయమైన రక్షణ స్థావరమని ఉభయులు అంగీకరించారట.

స్పెయిన్‌లో కమ్యూనిజం వ్యాప్తి గాకుండా ఉండేందుకుగాను, ప్రాంతీయ ప్రభుత్వం అధికారంలో ఉండాలని, దాన్ని పదభ్రష్టం చేయడానికి అమెరికా ఒప్పుకోజాలదని ఎచిసన్, బెవిన్‌కు చెప్పాడట. అయితే ప్రస్తుతం, ప్రాంతీయ ప్రభుత్వాన్ని అమెరికా గుర్తించుటకు యిష్టంలేదని గూడా అన్నాడట

అమెరికా బ్రిటన్‌లు రెండూ ప్రభుత్వాన్ని కొంత నియంతృత్వంనుంచి పడలించాలని, ప్రాంతీయ ప్రభుత్వాన్ని గుర్తించుటకు అవసరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు ఉభయదేశాలు కృషిచేస్తాయి.

పల్లెటూళ్లో మందుగుండు సామగ్రి

విజయవాడ, అక్టోబరు 1 ఈమధ్యన పోలీసులు కృష్ణాజిల్లాలోని ఒకగ్రామంపై దాడిచేసి, రెండు పెద్దతుపాకులు, 8 చేతి బాంబులు, విస్తారంగా మందుగుండు సామగ్రి పట్టుకున్నారని తెలుస్తున్నది

లిబియాకు స్వాతంత్ర్యమివ్వాలని సమితి రాజకీయసంఘంలో సూచన

లేక్‌సక్సెస్, అక్టోబరు 1 లిబియాలోని సైరినీకా, త్రిపోలిటానియా, ఫెజ్జాన్ రాష్ట్రాలకు స్వాతంత్ర్యము నివ్వవలెననీ, వాటిని కొంతవరకు ఫెడరల్ సంబంధాలతో కలిపివుంచాలనీ ఇటాలియన్ విదేశాంగమంత్రి కౌంట్ కార్లో స్ఫోర్జా నేడు సమితిరాజకీయ సంఘంలో ప్రతిపాదించారు.

ఆఫ్రికాలోని ఇతర ఇటాలియన్‌వలసల విషయమై కౌంట్ స్ఫోర్జా ఈ క్రింది సూచనలు చేశారు.

త్రిపోలిటానియాలో రాజ్యాంగ పరిషత్తును నెలకొల్పటానికై 6 నెలల్లోగా ఎన్నికలుజరపాలి.

త్రిపోలిటానియనాకు ఒక ఇటాలియన్ పభ్యునితో సహా కంట్రోలుసంఘము నొకదానిని నియమించాలి

ఎరిత్రియాకు అంతటికీ స్వాతంత్ర్యమివ్వాలి

ఇటాలియన్ సోమాలీలాండుకు అభివృద్ధిచేయటానికి ఇటలీచేసేప్రయత్నాలలో ఎవరూజోక్యం చేసుకోరాదు

లిబియాను ఏకంచేసి, స్వాతంత్ర్యమిచ్చివెయ్యాలని ఇదివరకునుంచీ వాదిస్తున్న పాకిస్థాన్ ప్రస్తుత ఇటాలియన్ ప్రతిపాదన సమర్థించగలదని సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ అన్నారు కౌంట్ స్ఫోర్జా చెప్పినదానిలో మూడింటిరెండువంతులతో తేలికగా ఏకీభవింప వచ్చుననీ, మిగతా ఒక వంతును అందరూ ఏక కంఠంతో నిర్ణయించ వలెననీ సర్ జఫ్రుల్లా అన్నారు.

లిబియాను వీలైనంత త్వరలో స్వతంత్ర రాజ్యంగా నిర్మించాలని పునరుద్ఘాటిస్తూ, ఎరిత్రియా తనకు చెందుతుందని ఎథియోపియా చేసే వాదన పరిగణింప దగినంత బలంగా ఉన్నదని జఫ్రుల్లా ఖాన్ ఒప్పుకున్నారు. అయినప్పటికీ ఎరిత్రియా ప్రజలిష్ట పడితేనే, దానిని ఎథియోపియా

(2-వ పేజీచూడుడు)

దూరప్రాచ్య అభివృద్ధి

విదేశీపెట్టుబడికి అనుకూలపరిస్థితు లవసరం

ఆహారవ్యవసాయసంఘం దూరప్రాచ్యశాఖవారి సూచన

సింగపూర్, అక్టోబరు 1 ఆహార వ్యవసాయక సంఘం తాలూకు దూరప్రాచ్య శాఖవారు నేడు ఆయా ప్రాంతాలలో విదేశీ పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించ వలసిందని కోరిందని సింగపూర్‌లో వున్న పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ సంఘం సమావేశానికి 8 దేశాల నుంచి ప్రతినిధులున్నూ, మరి ఏడు వ్యవస్థల తరఫున పరిశీలకులున్నూ హాజరైయున్నారు. యుద్ధం అయిన తరువాతనుంచీ ఈ దేశాల అభివృద్ధికిగాను విదేశాలు పెట్టిన పెట్టుబడులు అంత లెక్కలోనికి రానివిగా వున్నాయన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు

పోతే ఇకముందు ఈ ప్రాంతాలలో వ్యావసాయికాభివృద్ధికిగాను దాదాపు 100 మిలియన్ల డాలర్లు పెట్టుబడి లభించవచ్చునని గూడా ఈ సభవారు ఆశించారు

ఆగ్నేయ ఆసియా ప్రాంతాలలో ఈ పెట్టుబడిని వినియోగిస్తే మంచి లాభదాయకంగా వుండేటట్లు కనపడుతున్నదని, కాగా ఈ దేశాలవారుగూడా తమ పెట్టుబడులను సంపాదనలను లాభదాయకంగా వినియోగిస్తామని హామీ ఇవ్వడం అవసరమని ఈ సభవారు అన్నారు.

బియ్యం పరిస్థితినిగూర్చిగూడా ఈసభవారు కొన్ని అభిప్రాయాలను వెలిబుచ్చారు. యుద్ధం ముగిసిన తరువాత ఒకసారి అంటే ఒక్కసారే వచ్చినవరాలు, చేసిన పరిపాటి ఒకస్థాయికి వచ్చాయని, కాని అ రావడంలో అ సహజత చాలావున్నదని, దాని కారణం కొనుగోలు పరిస్థితి లొచ్చుగావుండి, ధరలు ఎక్కువగా వుండటమే కారణమని ఈసభవారు అభిప్రాయపడ్డారు

మొత్తంమీద ఈ ప్రాంతం అంతేకూ విదేశ వ్యాపారంలో నష్టంవచ్చి, ముఖ్యముగా డాలరుకొరత ఏర్పడటం దారుణముగా వున్నదనిగూడా ఈసభవారు ఆదుర్దాను ప్రకటించారు.

నగరిలో చక్కెరకొరత

నగరి, అక్టోబరు 1 ఇచ్చట గతరెండు రోజులనుండి చక్కెర కరువు ఏర్పడినది విశేష చక్కెర రు 2/-లకు పెరిగిన్నీ బజారులో దొరకటంలేదు. (స్వ. వి)

ఆర్థికాభివృద్ధికి పెట్టుబడులుజరగాలి

ఆర్థికసమితిలో ఇండియా ప్రతినిధి అభిభాషణ

లేక్‌సక్సెస్, అక్టోబరు 1. ఐక్యరాజ్య సర్వప్రతినిధిసభ తాలూకు ఆర్థికసమితిలో మాట్లాడుతూ భారతీయ ప్రతినిధి డి పి కర్మార్కరు, ఆర్థికాభివృద్ధికి తగినంత పెట్టుబడులు జరగాలనీ ఆర్థిక సాంఘిక సమితివారు ఇకముందు జరిపే సమావేశాలలో దీనినిగురించి చర్చించనుండడం ముదావహమనీ, ఈ చర్చల ఫలితాలకై ఇండియా ఆత్రంగా వేచి ఉంటుందనీ అన్నారు.

ఆర్థిక నీతిజ్ఞతు వినియోగపరచి పెట్టుబడీ, నైపుణ్యాలూ, శ్రమ సంఘటితపరచి విదేశీ పెట్టుబడులపై ప్రతిఫలం ముట్టడమే కాక, పెట్టుబడి స్వీకరించే దేశాల ఆర్థికాభ్యుదయానికి భంగం కలుగకుండా కూడా చూడాలని ఆయన అన్నారు

ఈ సందర్భంలో నెలకొల్పబడుతున్న టెక్నికల్ అసిస్టెన్సుబోర్డు, టెక్నికల్ అసిస్టెన్సు కాన్సిలు అనేవాటిని గురించి మాట్లాడుతూ, డబ్బు పంపకంచేసే, విధానాలు నిర్ణయించే సాక్షు కాన్సిలుకే ఉండాలనీ, నిత్యవ్యవహారాలు జరిపి, పథకాలను అమలుజరిపే అధికారం బోర్డుకుండవచ్చుననీ ఆయన చెప్పారు.

ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధికావడం మాత్రమే ఆశయంగా పెట్టుకుని సాంకేతిక సహాయం చేస్తున్నందుకు అమెరికానూ, వెనుకబడివున్న దేశాల అభివృద్ధికిగాను పథకం ఏర్పరచినందుకు అధ్యక్షుడు ట్రూమానునూ, భారతీయప్రతినిధి అభినందించారు

వెనుకబడివున్న దేశాల అభివృద్ధికిగాను బ్రిటను గొప్ప పథకం ఏర్పాటు చెయ్యనున్నదని బ్రిటను ప్రతినిధి అన్నాడు

హేగ్ సభ

విజయవంతంకావాలని ఇరుపక్షాల పట్టుదల

సమావేశం తృప్తికరంగా సాగుతున్నట్లు వార్తలు

హేగు, అక్టోబరు 1 హేగ్ సమావేశం సంతృప్తికరంగా నడుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఆర్థికవిషయాలలో కొంచెంకీచులాట ప్రారంభమైనా, రాజకీయాది అంశాలలో వారు సాధిస్తున్నదానిని బట్టిచూస్తే ఈ సమావేశం జయప్రదం కావాలని ఇరువర్గాలవారు తీవ్రమైన పట్టుదలవహించి చేస్తున్నట్లు వ్యక్తమౌతున్నదని పారాధ్య కృషి సంఘం ఒకనివేదికలో స్పష్టంచేసి వుంది.

పోతే ఇంతవరకు అభిప్రాయ భేదాలకు తావుఇస్తూ, సమాధానంవిషయంలో అడ్డుపడుతూవున్న బహువిషయాలనుగూర్చి చర్చించేనిమిత్తం వివిధప్రతినిధివర్గాలవారు హాలండులో ఒక గ్రామీణ ప్రాంతంలో సమావేశం కావాలని నిశ్చయించారు. ఈ సమావేశంలో వీరు వివిధ ఉపసంఘాలు తయారుచేసిన నివేదికలను పరిశీలించి సమాధానానికి మార్గాంతరాలను చెదుకుతారు.

డచ్చివారు పూర్వం చేసుకున్న సంధులు, సమాధానాలు విషయంలోను, రప్పాది విషయాల్లోను చాలా వరకు చేసిన తొలగ గల సూచనలు కన్పడుతున్నాయి. కానీ ద్రవ్య విషయకమైన ఏర్పాట్ల దగ్గర మాత్రమే కంటకం పట్టుకుంటున్నది. ద్రవ్య విధానం, దాని ప్రచారం, బ్యాంకింగు మొదలైన విషయాలలో డచ్చివారు ఇరుపక్షాల అంగీకారం మీదే అంతా జరగాలని మొండి పట్టు పడుతున్నారు. ఇండోనీషియాను సంయుక్తాంగీకార విధానానికి ఎంతమాత్రం అంగీకరించడం లేదు. ఈ విషయాలలో వూరికే డచ్చివారితో సంప్రదిస్తే చాలునని వారుఅంటున్నారు ఇది డచ్చివారికి కొరుకుడు పడకుండా వుంది. కప్పుడు ఈ వారాంతంలో గ్రామీణప్రాంత సమావేశంలో దీన్ని గూర్చి అటువారు ఇటువారుగూడా నిర్మొహమాటంగా చర్చించవచ్చునని అభిజ్ఞులు అనుకుంటున్నారు.

పోతే ఇండోనీషియానుంచి డచ్చి సేనల ఉపసంహారాన్ని గూర్చి వ్యవహారం అనుకూలంగానే వుంది. ఉపసంహార కార్యక్రమాన్నిగూర్చిన పథకాలు తయారౌతున్నాయి

కొన్ని ప్రాంతాల్లో సంయుక్త పరిపాలన

లండను, సెప్టెంబరు 30 డచ్చివారు ఇండోనీషియాలో రెండోసారి పోలీసు చర్యలపేరుతో దురాక్రమణకు పూనుకోకముందు రిపబ్లిక్ అధికారం క్రింద వున్న ప్రాంతాలలో త్వరలో డచ్చి - ఇండోనీషియన్ సంయుక్త పరిపాలనకు సావకాశం కల్పించబడుతుందని ఇండోనీషియన్ రిపబ్లికన్ సమాచారశాఖామంత్రి శాంషుద్దీన్ నేడు తెలియజేసారు.

ఈ ఏర్పాటు తాత్కాలికమైనది మాత్రమే. అధికారం పూర్తిగా ఇండోనీషియన్‌లకు సంక్రమించడంతోపాటు ఈ సంయుక్తమైన అజ్మాయిషీగూడా రద్దయిపోతుంది. అంటే హేగ్ సమావేశం జరినంతకాలం మాత్రమే ఇది అమలులో వుంటుంది.

ఇటువంటి ప్రకటన సోమవారంనాడు జరగవచ్చునని డచ్చి రాజకీయవర్గాల వారు అంటున్నారు.

డమన్‌లో గూండా రాజ్యం

ప్రజా ఉద్యమాన్ని అణచుటకు పోర్చుగీసు ప్రభుత్వ దమననీతి

అహమ్మదాబాద్, అక్టోబరు 1 సూరత్‌కు సమీపంగా వున్న డమన్‌లో (పోర్చుగీసు వలస) ప్రజలు భారత యూనియన్‌లో చేరిపోవాలనే లక్ష్యంతో సాగించే ఉద్యమాన్ని అణచి వేయడానికి పోర్చుగీసు ప్రభుత్వం తీవ్రచర్యలు గైకొంటున్నట్లు తెలుస్తున్నది.

ప్రజా ఉద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణచి వేయడానికి ఆఫ్రికన్ మిలిటరీ డమన్‌కు రప్పించ బడినదట

అహమ్మదాబాద్ సూరత్ ఒరిసా తకితర నగరాల నుంచి ఇళ్లు కొట్ట బడిన గూండాలు, వీరితోపాటు పాకిస్థాన్ గూండాలు, భారత యూనియన్‌లో చేరమని ప్రమాణ పత్రం మీద సంతకాలు చేయవలసిందిగా ప్రజలను వత్తిడి చేస్తున్నారట.

డమన్‌లో పోర్చుగీసు ప్రభుత్వం అనుసరిస్తున్న యీదమననీతి యిటీవల యేర్పడిన విపరీత పరిస్థితి బొంబాయి ప్రభుత్వానికి భారత ప్రభుత్వానికి తెలియజేయబడినది (యు. పి. ఐ)

రష్యాకు మార్షల్ టిటో అధిక్షేపణ లేఖ

(1-వ పేజీ తరువాయి)

అధికారిత్వాన్ని రద్దుచేసింది నిన్నటిదాకా నప్పటికీ, ఆచరణలో అది చాలాకాలం క్రిందటనే రద్దు అయింది.

నిజం ఎప్పుడో ఒకప్పుడు బైటపడక మానదు. యుగోస్లావియా ప్రభుత్వ వ్యవస్థలోను సైన్యంలోను తన ఏజెంట్లను ప్రవేశపెట్టి న్యాయబద్ధంగా నిర్మితమైన యుగోస్లావియా ప్రభుత్వమును కూలదోయడానికి రష్యా ఏవిధంగా ప్రయత్నించిందో ఆవివరాలన్ని ప్రపంచానికి క్రమముగా తెలియకమానవు. గడచిన 13 నెలలలోను రష్యా తనమీద ఈక్రింద జెప్పిన దురాగతాలు జరిపిందని యుగోస్లావియా ఆరోపించింది -

1. యుగోస్లావియా ప్రభుత్వ వ్యవస్థలోను, సైన్యంలోను తన ఏజెంట్లను ప్రవేశపెట్టి న్యాయబద్ధంగా నిర్మితమైన యుగోస్లావియా ప్రభుత్వము కూలదోయడానికి ప్రయత్నించడం, 2. సోషలిస్టు సూత్రాలకు వ్యతిరిక్తంగా తాను సాగిస్తున్నదురాచారాలను కప్పి పుచ్చడానికి కోమిన్ఫార్మను ధర్మవేషంగా వినియోగించుకోవడం; 3. యుగోస్లావియా మత ఆర్థిక దిగ్బంధం విధించడం, 4. యుగోస్లావియా దేశద్రోహులకు ప్రవాసులకు అన్నివిధాలా సాయంచేసి, రెచ్చగొట్టి ప్రభుత్వంమీద తిరగబడేట్లు చేయడం, 5. దుర్భాషలతోను బెదిరింపులతోను కూడిన అధిక్షేపణ లేఖలను పంపుతూ ఉండడం, యుగోస్లావియా సరిహద్దులచుట్టూ సైన్యాలను మోహరించడం. ఇదంతా యుగోస్లావియా ప్రజలను లొంగదీసుకొని ప్రజాస్వామ్య వ్యతిరిక్తమైన సోషలిస్టు సూత్ర విరుద్ధమైన తన దురుద్దేశ్యాలను నెరవేర్చుకోడానికి రష్యా సాగిస్తున్న తంత్రం అని యుగోస్లావియా ప్రభుత్వం రష్యాను నిందించింది.

రష్యా అడుగుజాడల్లో బల్గేరియా

సోఫియా, అక్టోబరు 1 యుగోస్లావియాతో 1947 నవంబరు 27 వ తేదీన చేసుకొన్న మైత్రి ఒడంబడికను బల్గేరియా ఈవేళ రద్దుచేసింది. సోఫియాలోని యుగోస్లావియా ప్రభుత్వప్రతినిధికి బల్గేరియా ప్రభుత్వం ఈ విషయమును తెలియజేస్తూ ఒకలేఖ అందజేసింది. ఆ లేఖలో బల్గేరియా ప్రభుత్వం ఈ విధంగా వ్రాసింది -"అనేక మాసాలుగాయుగోస్లావియా ప్రభుత్వమూ, ప్రభుత్వసంస్థలు బల్గేరియాయెడ, బల్గేరియా ప్రజలయెడ ద్వేషభావం ప్రదర్శిస్తున్నవి. యుగోస్లావియా ప్రతినిధులు బల్గేరియా ప్రజలను నిందిస్తూ, బెదిరిస్తూ అనేకవిధాల దుష్ప్రచారంసాగిస్తున్నారు. వారు బల్గేరియా యెడ అనేక పర్యాయములు దురాక్రమణ వాంఛనలను ప్రకటించిరి యుగోస్లావియా బల్గేరియాలోకి తనయేజంట్లను మురాదారులను అనుస్యూతంగా పంపుతూ వచ్చినది" అని బల్గేరియా లేఖలో ఆరోపణచేసింది.

గడచిన 3 రోజులలో 4 దేశాలు యుగోస్లావియాతో మైత్రి ఒడంబడికలను రద్దు చేసుకొన్నవి. ఇంతకుముందు ఒడంబడికలను రద్దుచేసుకున్న దేశములపేర్లు ఇవి:- రష్యా, హంగరీ, పోలెండు.

సమితి సమావేశంలో యుగస్లావియా వివాద ప్రతిపాదన

లేక్‌సక్సెస్, అక్టోబరు 1 రష్యాతో తన శేర్పడిన వివాదము యుగోస్లావియా వచ్చేవారం ఐక్యరాజ్యసమితిలో విచారణకు ప్రతిపాదించగలదని విశ్వసనీయంగా తెలియవచ్చినది. యుగోస్లావియా రష్యాకు ఈవేళపంపిన అధిక్షేపణలేఖలో రష్యా ఐక్యరాజ్యసమితి ప్రణాళికను భగ్నపరచినదని ఆరోపణచేసింది యుగోస్లావియా తన వివాదను సమితిఎదుటికి తీసుకొని వస్తుందన్న అభిప్రాయం ఈలేఖవలన కూడా బలపడుతోంది. వివాదను భద్రతామండలి ఎదుటికి తీసుకొని వెళ్ళవలెనా? లేక జనరల్ అసెంబ్లీ ఎదుటికి తీసుకొని వెళ్ళవలెనా అన్న అంశాన్ని యుగోస్లావియా ప్రభుత్వం ఇంకా నిర్ణయించుకోలేదు.

భద్రతామండలిలో రష్యాకు వీటోను ప్రయోగించే అధికారం ఉన్నదిగనుక యుగోస్లావియా తన వివాదను జనరల్ అసెంబ్లీలోనే ప్రతిపాదించగలదని తెలియుచున్నది

సింగపూరులో గాంధీ విగ్రహావిష్కరణ

సింగపూరు, అక్టోబరు 2 మలయాలో కల్లా మొట్టమొదటిసారిగా మహాత్మా గాంధీవిగ్రహమొకటి నేడు సింగపూర్‌లో ఆవిష్కరింపబడింది. గాంధీ జన్మదినోత్సవాలు సింగపూరులోను, మలయాలో అనేక ప్రాంతాల్లోనువైభవంగా జరిగినవి. భారతీయులు యావన్మందీ పిటిల్లో పాల్గొన్నారు. "ఇండియన్ డెయిలీ వెయిల్" అనే స్థానిక పత్రిక ప్రత్యేక సంచికను ప్రచురించింది.

చెన్నరాష్ట్రంలో న్యాయపాలన కార్యనిర్వహణశాఖల విభజన

సంస్కరణ ప్రాధాన్యాన్ని వివరిస్తూ న్యాయశాఖామంత్రి [illegible]గము

చెన్నపట్నం, అక్టోబరు 2: "నేడు మనరాష్ట్రమున రెండు జిల్లాలలో మాత్రమే న్యాయకార్యశాఖల విభజనను అమలు చేయుచున్నాను. 1950 నాటికి కనీసం రాష్ట్రమందు అర్ధభాగమున అయినను ఈ సంస్కరణను అమలుచేయ మేము ఆశించుచున్నాము, ఇప్పుడేమైనా తప్పులు జరిగినవో ఆలోచించి సవరించుకొనుటకు అనుభవమును సంపాదించగలము" అని మద్రాసుప్రభుత్వ న్యాయశాఖామంత్రి కె. మాధవమీనన్‌గారు గతరాత్రి మద్రాసు రేడియో ద్వారా మాట్లాడుచూ తెలిపిరి.

మాధవమీనన్‌గారు తమ ప్రసంగములో ఇటుల తెలిపిరి. జాతిపిత జన్మదినోత్సవము నాడు ఈ న్యాయ కార్యశాఖల విభజన ప్రారంభమగుచున్న దని చెప్పుటకు గర్వించుచున్నాను. విజయదశమి వెళ్ళిన మర్నాడు శుభ ముహూర్తమున ఈ సంస్కరణ జరుగుట ఆనందదాయకము. ప్రజాప్రతినిధులమైన మేము న్యాయవర్గములో ధర్మ నిర్వహణమున జోక్యము చేసుకొనజాలం. జోక్యంచేసుకోవలెనను వ్యామోహమునుకూడా సహించము. అందువల్ల నీ లక్షణ మీ సంస్కరణకు ఉపక్రమించితిమి. పారతంత్ర్యములో అణగిపోయిన మనమీ నినాదమును చిరకాలము సాగించితిమి. స్వరాజ్యము వచ్చినతర్వాతగూడా ప్రభుత్వము అన్నగిట్టని విశేషములొందరు న్యాయ కార్యశాఖల విభజించ్చుడి అనేని నా దాన్ని తమ ప్రభుత్వాన్ని తాము నమ్మలేనట్లు ద్విగుణీకృతం చేసిరి. దేశంలో ఇంత అల్లకల్లోలంగా ఉన్నప్పుడు, విచ్ఛిన్నశక్తులు ప్రబలమౌతున్నపుడు శాంతిభద్రతల రక్షణకెది భంగమని తలచువారు కొందరుఉన్నారు ఈ రెండూ సరిగాదు న్యాయకార్యశాఖలు ప్రత్యర్థులు కావు. ఒకే నాణెమునకు బొమ్మ బొరుసువంటివి. న్యాయ కార్యశాఖలు కలసి పనిచేయలేకపోతే ఏ ప్రభుత్వ మూపనిచేయజాలదు. వారి రంగములు భిన్నముగానట్లే. కాని లక్ష్యము ఒకటే. కలెక్టర్లు, తహసీల్దార్లవలెనే జుడిషియల్ మేజస్ట్రేట్లుగూడా ప్రభుత్వములో భాగమే. ప్రజారోగ్యశాఖ ఉద్యోగులకు వైద్యశాఖ ఉద్యోగులు విరోధులు అని తలచినట్లే ఉండును. ఒక వ్యక్తి పోలీసు, ప్రాసిక్యూటరు, జడ్జిగా కుండా ఈ సంస్కరణవల్ల మనము ఏర్పాటుచేసితిమి. ఒక్క ముక్కలో చెప్పాలంటే అనుమానితుని, నిందితుడు. న్యాయమునకు సంబంధించినచోట న్యాయ ఉద్యోగులు వ్యవహరించవలెనని నిర్ణయించితిమి. శాసనసభలోని ఏ శాసనమును సవరించకుండానే దీనిని అమలుచేయుట ఇందలి విశేషము. ఇందువల్ల ప్రభుత్వమునకు అదనపు ఖర్చు లేదు. పూర్వమంత్రులు కాఖాన్యం, డా॥ సుబ్బరాయన్‌గారలకు, రాజా అయ్యర్ కమిటీవారికి ఈ సందర్భమున అభినందనలు తెలుపుతున్నాను.

సందేశములు

మద్రాసు, అక్టోబరు 1: మద్రాసు ప్రభుత్వమువారు, కార్యనిర్వాహకశాఖను న్యాయశాఖను విభజించి, దానిని ఒకటి రెండు జిల్లాలోమాత్రమే అమలుజరుపడాన్ని హర్షిస్తూ భారతదేశపాలకులు, నాయకులుగూడా సందేశాలనుపంపారు.

ఇట్లా సందేశాల పంపినవారిలో గవర్నర్ జనరల్ రాజగోపాలాచారి, సర్దార్ వల్లభాయిపటేల్, పండిట్ నెహ్రూ, డా॥ పట్టాభి సీతారామయ్య, డా॥ రాజేంద్రప్రసాద్‌గార్లు వున్నారు

సర్దార్ వల్లభాయిపటేల్ తన సందేశంలో ఇలా అన్నారు.

"ఉత్తర ఆర్కాట్, చంగల్‌పట్టు జిల్లాలలో న్యాయశాఖను, కార్యనిర్వాహకశాఖను విడదీసి పరిపాలనావ్యవహారం నడపడానికి నిశ్చయించినందుకు నాకు సంతోషంగావుంది. ఈ విషయంలో రెండు అభిప్రాయాలంటూ వుండటానికి వీలులేదు. కాని ఇది ఎంతవరకు సాధ్యమౌతోగ్యం? కాలం అందుకు అదునుగా వున్నదా? అన్ని ముఖ్యంగా పరిశీలించవలసిన విషయాలు. ప్రస్తుతం వున్న పరిస్థితులలో దీనిని భారీఎత్తున అమలుపరిచడం సాధ్యంకానిపని. ఇంకోవిషయం ఏమిటంటే మనం అధికారంలోకి వచ్చినప్పుడు ఎటువంటి పరిస్థితులు మనపాల పడ్డాయో, వాటికి అనుగుణంగా గూడా మనం నడుచుకోవాలి ఒక దెబ్బతో వాటిని మార్చగలమని ఎప్పుడూ అనుకోవద్దు. మీరు ఈ విషయంలో మీరు సెమ్మదిగా నడుదామని నిర్ణయించుకోవడం మెచ్చదగినది. మీకు ఈ ప్రయత్నంలో విజయం లభిస్తుందని, కాలంతోపాటు ఈ విధానాన్నిగూడా ఇతర జిల్లాలలో గూడా ప్రవేశపెట్టే సావకాశం లభిస్తుందని నమ్ముతున్నాను.

గవర్నర్ జనరల్ శ్రీ మాన్ రాజగోపాలాచార్యులవారు తాము పంపించిన సందేశంలో ఈ న్యాయశాఖను, కార్యనిర్వాహక శాఖను విభజించడం అంటూ అసలు ఎందుకు ఏర్పడిందీ వివరించి, న్యాయమూర్తులకైనా, పరిపాలకులకైనా మంచిశీలము, సుస్పష్టమైన తర్ఫీదు అవసరమని, అవి పుష్కలంగా వుంటేనే ప్రజలకు మేలు కలిగేవిధంగా వారు ప్రవర్తించగలరని, ఈ విషయాన్ని తాను అనుభవం మీద తెలుసుకొంటినని అన్నారు.

పండిట్ నెహ్రూ పంపిన సందేశంలో ఈ విధంగా వుంది.

"కార్యనిర్వాహక శాఖను, న్యాయశాఖను, విభజించాలని మీరు నిశ్చయించి, ముందుగా దానిని చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటు జిల్లాలో అమలుపరుస్తూ వుండటం నాకు సంతోషకారణమైంది. ఈ ప్రయత్నంలో మీకు విజయం లభిస్తుందని ఆశిస్తున్నాను

డా॥ రాజేంద్రప్రసాద్ తానుపంపిన సందేశంలో భారతజాతీయ కాంగ్రెస్ ఏ విధం ఆదినుంచీ ఈసమస్యగూర్చి వాదిస్తూ వచ్చిందీ వివరిస్తూ, ఇప్పుడు కాంగ్రెసు వాదులు అధికారంలోకివచ్చారు కాబట్టి, ఆచరణకు అనువైనచర్యలు తీసుకోవడం సమంజసమని అన్నారు అభిలు ఇది ఇప్పటికప్పుడో జరిగివుండవలసింది. మీరు ఈ విషయంలో ఇప్పుడు పూనుకోవడం ముదావహం మీకు నా ఆశీస్సులు అని అన్నారు.

రాష్ట్రపతి డా॥ పట్టాభి సీతారామయ్య పంతులుగారు ఈలా అన్నారు.

నైతు ఋణపరిహార విషయంలోనేమి, మద్యనిషేధంలోనేమి, దేశంలో అన్ని రాష్ట్రాలకన్నా మద్రాసు రాష్ట్రమే ముందుకునడిచింది. అట్లాగే హరిజన సేవాలయ ప్రవేశం, అమ్మకాలపన్ను మొదలైన విషయాలలోగూడా మద్రాసే అగ్రగామిగా వుంది. కమ్యూనిస్టులను జైళ్లలో వుంచడంలోగూడా ఈ రాష్ట్రందే పైచేయి. ఇప్పుడు న్యాయశాఖను, కార్యనిర్వాహక శాఖను విడదీసి పాలించే ప్రయత్నంలో గూడా మద్రాసే ముందడుగు వేసినదనుచే అది అనూచానంగా వస్తున్న ఆ సంప్రదాయాన్ని పాలించుకుంటూ వస్తున్నదని భావించవలసివస్తున్నది. వారికి ఈ సందర్భంలో హృదయపూర్వకమైన నా అభినందనలను అందజేస్తున్నాను.

మదరాసు గవర్నర్ తమ సందేశంలో ఇది రాష్ట్ర పరిపాలనా చరిత్రలో చరిత్ర ప్రసిద్ధి పొందగల దినమని అన్నారు. ప్రజా స్వామిక పరిపాలనకు శాఖా విభజనము అతి ముఖ్యమైనదని ఇందులో మద్రాసు ప్రభుత్వము తప్పకుండా విజయము పొందగలుగుతుందనీ గూడా ఆయన అన్నారు. మా భావనగరంలో ఈ పద్ధతిని అమలు జరిపాము. అది చాలా దివ్యంగా పని చేసింది. అందువల్ల నాకు ఇందులో నుంచి ఆసక్తి వుంది. ఆకారణంగా నేను ఈ రాష్ట్ర అధిపతిగానేగాక వ్యక్తిగతంగా గూడా మీకు నా అభినందనలను తెలియజేస్తున్నాను.

అమెరికాలో ఉక్కు కార్మికులసమ్మె

పిట్స్‌బర్గు, అక్టోబరు 1 నేటి అర్ధరాత్రిముంచి రక్షణమంది ఉక్కుకార్మికులు సమ్మె ఆరంభించడంవల్ల నూరుకు పైగా ఉక్కుమిల్లులు మూతబడి అమెరికాలోని ఉక్కుపరిశ్రమ నూటికి 90 వంతులు దెబ్బతిన్నది.

ఇప్పటికి 15 రోజులుగా సాగుతున్న బొగ్గుసమ్మెకు ఇదితోడయి, అమెరికా పరిశ్రమలన్నీ దెబ్బతినేపరిస్థితి ఏర్పడుతున్నది ఉక్కుకంపెనీలు కొత్తకాంట్రాక్టులు ఏర్పాటుచేస్తేనేగాని పనిలోకి పోరాదని ఉక్కుకార్మికులకు వారినాయకుడైన ఫిలిప్‌మర్రే పిలుపునిచ్చాడు.

ఈ సందర్భంలో అమెరికాప్రభుత్వం సాగించిన మధ్యవర్తిత్వం విఫలమయింది ఇంతలో ప్రభుత్వంవారు చేయదగిన దేమీ ఉన్నట్టులేదు.

డెల్వాయ్ రాజీనామా యిచ్చే సూచన

కాశ్మీరునుంచి ఆభరణాలు అపకరించిన సమితిఉద్యోగి

శ్రీనగర్, అక్టోబర్ 1. కాశ్మీర్ నుంచి, పాకిస్థాన్‌కు అమూల్యాభరణాలను చేరవేయించిన, సమితి ప్రధానసైనిక పరిశీలకుడు జనరల్ డెల్వాయ్, తన తక్షణ రాజీనామా యివ్వవచ్చునని అధికారవర్గాలవారు అనుకొంటున్నారు

జనరల్ డెల్వాయ్ యీవేళ ప్రత్యేక విమానంలో శ్రీనగర్‌నుంచి ఢిల్లీకివచ్చాడు. ఢిల్లీరాగానే భారత సర్వసేనానియైన జనరల్ కరియప్పను కలుసుకొని సంభాషించాడు కరియప్పతో యే యే విషయాలపై సంభాషించిందీ డెల్వాయ్ చెల్లడించలేదు. కాని సంభాషణల అనంతరం చాలా ఉత్సాహంగా ఉన్నట్లు కన్పించాడు. ఐక్యరాజ్యసమితి కార్యాలయం నుంచి ఆదేశాలకోసం ఎదురుచూస్తున్నానని అన్నాడు. జనరల్ డెల్వాయ్ యింట్లో సర్దార్ ఎ. ఆర్. ఎ షిఫ్ డీ తాలూకు రెండు అలమారల తాలుపులు బద్దలు కొట్టబడినట్లు, ఎపింక్ వస్తువులు అక్కడనుంచి తొలగింపబడినట్లు, జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం జరిపిన దర్యాప్తువల్ల తెలిసినది. ఈ అలమారాలకు తాళాలు వేసి సంస్థాన ప్రభుత్వం సీలు వేసినది.

(పి. టి. ఐ.)

డెల్వాయ్ అరెస్టుకు ప్రయత్నం

జనరల్ డెల్వాయ్‌ని అరెస్టుచేయుటకు అనుజ్ఞ యివ్వవలసిందిగా కాశ్మీర్ ప్రభుత్వం భారతప్రభుత్వాన్ని అడిగినట్లు ఒక పత్రికావార్త తెలుపుతున్నది అయితే యీవార్తను ఢిల్లీ అధికారవర్గాల వారు యింకా ధృవపర్చలేదు.

ప. జర్మను కమ్యూనిస్టువర్గాలలో చీలికలు

డ్యుసెల్‌డార్ఫ్, అక్టోబరు 2: పశ్చిమ జర్మను కమ్యూనిస్టు వర్గాలలో ఏర్పడిన చీలికను సరిచేయడానికి రహస్య సమావేశం ఏర్పాటవుతున్నది.

"నిజమైన సోషలిజం కమ్యూనిస్టు పార్టీలో దుస్సాధ్యం" కనుక సోషలిస్టులతో చేరిపోతున్నామనిచెప్పి నలుగురు ప్రముఖ పశ్చిమ జర్మను కమ్యూనిస్టులు గతవారం రాజీనామా ఇచ్చారు. ఇందులో ఇద్దరు రైన్‌లాండుకు చెందిన శాసనసభ్యులు ఈ రాజీనామాలను గురించి సలహా ఇవ్వడానికి సోవియటు అక్రమిత ప్రాంతంనుంచి మాస్కోలో శిక్షణపొందిన నాయకులు సత్వరం రావించబడ్డారు

జర్మను కార్మికులలో అట్టిపోతత్వమూ, మాస్కో వ్యతిరేక వైఖరీ విజృంభించడంచూసి రూర్‌లోని కమ్యూనిస్టు నాయకులు, పార్టీలోని విచ్ఛిన్నశక్తులు జాతీయభావాలను పనివారిపై ఆయుధంగా ఉపయోగించినట్లయితే శిక్షించబడతారని హెచ్చరిస్తూ ఒక "ఘాటయిన" ప్రణాళిక తయారుచేస్తున్నారు. (గ్లోబ్)

ఢిల్లీలో దసరా ఉత్సవాలు

రాజాజీ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 1 ఇక్కడ ఈ వేళ సాయంత్రం జరిగిన దసరా ఉత్సవాలకు దరిదరిగా రెండులక్షల మంది వచ్చారు. పండిట్ నెహ్రూతో రాజాజీ కూడా ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఇంకా కొంతమంది మంత్రులు, భారత సైన్యాధిపతి జనరల్ కరియప్ప, విదేశ రాయబారులుకూడా ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాల సందర్భంలో మాట్లాడుతూ రాజాజీ ఇల్లాగ అన్నారు.

"ఇది శ్రీ రాముడు రావణాసురుని జయించిన పుదినం. నేను ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి ఇది రెండవసారి. పిరందరూ శ్రీరామున్ని మనపాలా ప్రార్థిస్తూ, హనుమంతుని ఆదర్శం అనుసరింపగలరని నమ్ముతున్నాను. నేను మీకు చెప్పవలసిందేమీ లేదు. హనుమంతుని సదుపదేశాలు మీకందరకు తెలిసే ఉన్నాయి."

ఈ ఉత్సవాలు పాత ఢిల్లీలోను కొత్త ఢిల్లీలోనుకూడా జరిగాయి

గణేశ్ మైదానంలో రాజాజీని చూడడానికి జనం ముందుకుతోసుకు వచ్చారు. అందుచేత అయిదుగురికి చిన్నచిన్న గాయాలు తగిలాయి వారిలో ఒక స్త్రీ కూడా ఉన్నది ఉత్సవ ప్రారంభంలో రామలక్ష్మణ వేషాలు వేసినవారికి రాజాజీ కుంకుమతిలకాలుంచారు.

స్వార్థత్యాగమే గాంధీజీ

రవీంద్రనాథ్ టాగూరు అభిప్రాయం

ఒక అమెరికను విలేఖరితో జరిపిన సంభాషణ వివరములు

అహమ్మదాబాదు, అక్టోబరు 2.— గాంధిమహాత్ముని గూర్చి ఒక అమెరికను పత్రికావిలేఖరికీ, రవీంద్రనాథ టాగూరు గారికీ యీ క్రిందిరీతిగా సంభాషణ జరిగియుండెనని నేటి హరిజన పత్రికలో ప్రకటింపబడెను.

"అమెరికాలో ఉన్న అయిశ్వర్యమంతయును గాంధీజీకి యిచ్చినప్పటికిన్ని ఆయన స్వీకరింపడు. అయితే మానవకోటి సుద్ధరింపగల ఏ సదుద్యమము కొరకైనను ఆయన ఆ ద్రవ్యమును స్వీకరింపగలడు" అని అమెరికను విలేఖరితో రవీంద్ర కవీంద్రుడు చెప్పెను. వారిద్దరికి సంభాషణ యీ క్రిందిరీతిగా జరిగెను.

"గాంధిమహాత్ముని గూర్చి మీ అభిప్రాయమేమిటి?"

"ఆయనగూర్చి నా అభిప్రాయమేమిటి యనుచున్నారా? ఏమిటి? ఆయనను గూర్చి నాకు చాలా గొప్ప అభిప్రాయముకలదు. ఆయన చాలా గొప్పమానవుడు, ఆయన మహాత్ముడు.

"ఈరోజున ఆయన కోట్లకొలది ప్రజలను ఆకర్షిస్తున్నాడు. ఈ ప్రభావమునకు మూల కీలక మెక్కడనున్నది?"

"ఆయనయొక్క సమున్నతమైన ఆత్మబలమున్నూ నిరంతర స్వార్థత్యాగమున్నూ గాంధీజీయొక్క ఉద్యమ విజయమునకు మూల కీలకమైయున్నది. చాలా మంది ప్రముఖులగు నాయకులు స్వలాభార్థమై కొన్ని త్యాగములను చేయుచుందురు వ్యాపారంలో పెట్టుబడి పెట్టితే తరువాత హెచ్చుగా లాభాలు వచ్చునని ఆశవంటిదే యీనాయకుల స్వార్థత్యాగముయొక్క అంతరార్థము. కాని, గాంధీ పూర్తిగా తద్భిన్నుడు. ఆయన హృదయ సౌశీల్యము అసమానమైనది. స్వార్థత్యాగమనకు రొక పేరు గాంధీజీ-స్వార్థత్యాగమే ఆయన-ఆయన ఆశీర్వాదంగాని, హోదాగాని, అయిశ్వర్యం గాని పేరు ప్రఖ్యాతులుగాని ఆశించడు. అఖిల భారత సామ్రాజ్యసింహాసనమునే ఆయన కిచ్చినను ఆయన దానిపై కూర్చుండడు. కాని, తన అమూల్య ధరణములు నన్నింటిని అమ్మివేసి పేదవారికి పంచిపెట్టును, అమెరికాలో వున్న అయిశ్వర్యమంతయును ఆయనకు యిచ్చినప్పటికీ, ఆయన తప్పకుండ నిరాకరిస్తాడు మానవకోటి అభ్యుదయార్థమైన ప్రయోజనమునకైన నేతప్ప ఆయన ఆపైకమును స్వీకరించడు. ఆయనచేసిన సేవకు కృతజ్ఞతా వందనములుకూడా ఆయన కోరడు. ఇది అతిశయోక్తికాదు ఎందువల్లనంటే ఆయనను నేను బాగా ఎరుగుదును. ఆయన భోల్పూరుకుపచ్చి మాశాంతి నికేతనములో కొంతకాలము ఉన్నాడు ఆయన స్వార్థత్యాగం అప్రతిహతమైనది ఎందువల్ల నగా జంకులేని త్యాగమునకు ఆయన జీవితము అంకితమొనర్చబడింది.

చక్రవర్తులైనను మహారాజులైనను, ఫిరంగులుగాని, తుపాకీ మొనకత్తులుగాని బైరు శిక్షులుగాని, ఘోరహింసలుగాని, అవమానములుగాని, అపాయములుగాని, మరణముసైనగాని ఆయన లక్ష్యము చేయడు. ఆయన విముక్తాత్ముడు ఎవరైనను నన్ను మెడపట్టి నలిపితే మిర్రోఅని యరచెదను, కాని గాంధీ కంఠమును ఎవరైనను పిసికితే, ఆయన కుయ్యో మొర్రో అని కేకలువేయడు. మీదు మిక్కిలి తన గొంతు పిసుకువానిని చూచి నవ్వవచ్చును. ఆయన మరణించవలసి వస్తే చిరునవ్వు నవ్వుతూ మరణించును. ఆయన హృదయము పసిపిల్లవాని హృదయమువలె నిష్కపటమైనది. ఆయన సత్యనిరతి ఆకుంఠితమైనది ఆయన మానవకోటి కొరకే ఖండితంగా జీవించుచున్నాడు. ఆయన తనప్రాబల్యం యితరులమీద విధిగాచూపిస్తాడు ఆయన యందు క్రీస్తుయొక్క తత్వం యిమిడియున్నది ఆయనతో నాకు పరిచయము హెచ్చినకొలది ఆయనయెడల నాకు మక్కువ ఎక్కువగుచున్నది. ప్రపంచ భవిష్యత్తును నిర్ధారణ చేయుటలో యీయన చాలా ప్రాముఖ్యము వహించునని నేరుగా చెప్పవలసిన పనిలేదు

ప్రశ్న: అట్టి మహనీయుని విషయమై ప్రపంచమునకు విరివిగా తెలియవలయునని మీరు జగద్విఖ్యాత పురుషులు కనుక మీరు ఆయనను గూర్చి నల్లడించరాదా?

జవాబు: "ఆయనను నేనెట్లు వివరించగలను. దివ్యతేజోసంపన్నమైన ఆయన ఆత్మతో పోల్చి చూస్తే నేనెందుకు పనికి రానివాణ్ని. నిజంగా మహాపురుషుడైన వానిని మహాపురుషునిగా చేయకలసిన పనిలేదు. వారి అఖండ తేజస్సుల్లనే వారు గొప్పవారు ప్రపంచము వారిని గ్రహించుటకు సంసిద్ధమైనప్పుడు, వారి స్వయం ప్రతిభవల్లనే వారు మహామహులనుచుందురు. కతిపయ కాల మాదన్నమైనప్పుడు గాంధీ లోక ప్రసిద్ధుడగును. ఎందువల్ల ననగా ఆయన బోధించెడి ప్రేమ, స్వాతంత్ర్య సౌభ్రాతృత్వ సందేశము లోకమునకు కావలసి యున్నది.

ప్రాచ్యఖండమునందు తన ఆత్మవిశ్వాసమునకు మూర్తీభవించిన చిహ్నము గాంధీజీని గుర్తించినది. మానవుడు ఆత్మబలమువల్లను నైతికబలమువల్లనేముఖ్యముగా వర్ధిల్లనేర్చునని యు, అది లేనినాడు భౌతికముగా శారీరికముగా కూడా మానవుడు కృశించి నశించునని ఆయన లోకానికి స్పష్టముగా బోధించుచున్నాడు. ఒక్క సంవత్సరంలో భారతదేశానికి స్వరాజ్యము లభించగలదని ఆయన చెప్పుచున్నాడు. ఆయన చెప్పిన గడువులోగానే అది సిద్ధింపక పోవచ్చును. కాని అది అభిలషణీయమని ఆయన నమ్ముచున్నాడు. ఈ లక్ష్యమును సాధించుటకు ఆయన ఎన్ని కష్టములకైనను ఓడిగట్టును, ఎన్ని త్యాగములైనను చేయును.

దక్షిణాఫ్రికాలో శిక్షంతర్వరకుల కాలము ఆయన పాత్విక నిరోధమును పాటించెను, చిట్టచివరకు ఆయన గెల్పొందెను, సత్యమైనది పసుబలముకే కొంతకాలము అణగద్రొక్కబడవచ్చును. కాని చిట్టచివరకు సత్యమే జయించును.

ప

మద్రాసులో న్యాయ, కార్యశాఖల విభజన

ప్రధాని కుమారస్వామిరాజా ప్రసంగం

ఏలూరు, అక్టోబరు 2. మద్రాసు రాష్ట్రంలో న్యాయశాఖ, ప్రభుత్వ నిర్వహణశాఖనుండి విడదీసే మహత్తర సంస్కరణకు ప్రధాని కుమారస్వామిరాజా గారు నేడు ప్రారంభోత్సవం చేస్తూ ఈ కింది విధంగా ప్రసంగించారు

"సంవత్సరాల తరబడిగా స్వాతంత్ర్యాన్ని కోరే ప్రతిపౌరుడూ అభిలషిస్తున్న మహత్తర సంస్కరణ మరికొన్ని క్షణాలలో అమలు జరుగుతున్నదని ప్రకటించటానికి కేసెంతో ఆనందాన్నీ, ఆనుచితం కాని గర్వాన్నీ పొందుతున్నాను. మన రాష్ట్రంలో క్రిమినల్ న్యాయ విచారణ శాఖ రెవెన్యూ శాఖ నుంచి విడిచేయబడి సివిల్ న్యాయ శాఖతో కలిపివేయబడుతున్నది.

ఈ దేశ జాతీయ జనకుడు గాంధీ మహాత్ముడు జన్మించిన రోజు మన అందరికీ ఎంతో ప్రియమైనది. ఎంతో విశిష్టత గలది. గాంధీజీ ఆగమనం మన స్వాతంత్ర్యోద్యమ సందర్భంలో ఎంతో ప్రాముఖ్యత గల అంశం. ఆయన జన్మదినం భార్గతీయ కాలమానంలో సువర్ణాక్షరాలతో లిఖించ బడుతుంది. అంతే కాక ఈరోజు విజయదశమి తరువాతి దినం కావటం కూడా చాల శుభసూచకం. ఈ సంస్కరణ ప్రవేశపెట్టటానికి ఇంతకన్నా మంచిరోజు లభించదు

సంస్కరణలలో మనరాష్ట్రపు ముందడుగు

అనేక సంస్కరణలలో మనరాష్ట్రం మిగిలిన రాష్ట్రాలకు దారి తీసినది. కనీసం 50 సం॥ల నుంచీ మనం కోరుతున్న సంస్కరణల విషయమై మిగిలిన రాష్ట్రాలు ఇంకా ఆలోచిస్తూనే ఉన్నవి కాని మనం వాటిని అనేకం సాధించాము. నిమ్నజాతుల సాంఘికావరోధాలను తొలగించటం, దేవాలయప్రవేశం, జమీందారీలరద్దు, మక్తా (కట్టుబడి) తగ్గింపు, మద్య నిషేధం అనే సంస్కరణలలో మనం ఇతర రాష్ట్రాలకు దారిచూపాము. 70 శం॥ల వైనుంచీ ప్రభుత్వ నిర్వహణకు సంబంధించిన చర్యలన్నిటిలోనూ ప్రధానస్థానం వహించిన ఈ సమస్యను-న్యాయ, ప్రభుత్వ నిర్వహణ శాఖలను విడతీయటం-ఇప్పుడు పరిష్కరిస్తున్నందుకు మనం గర్వించటంలో అనుచితమైనదేమీ ఉండదు.

ప్రాథమిక ప్రజాస్వామికసూత్రం

ప్రభుత్వ నిర్వహణశాఖనుంచి న్యాయ శాఖను విడదీయటమన్నది ప్రాథమిక ప్రజాస్వామికసూత్రాలలో ఒకటి మాంటస్క్యూ మొదలైనవారు చెప్పినట్లు కేవలం ఒకరాజకీయ సూత్రాన్ని పట్టుకొనుండా భారతి రాజకీయాలలోని కొన్ని ప్రత్యేకపరిస్థితులను పట్టే మన దేశంలో ప్రభుత్వశాఖనుంచి న్యాయ శాఖను విడదీయమని కోరటం జరిగినది. ఒక పాలితజాతి తనను పరిపాలిస్తున్న విదేశీయ పాలకజాతిని అవిధంగా కోరటంలో సూత్రమే దానికి రాజకీయవాసన తొలివది. జాతి కాంగ్రెసుద్వారా తన వాణిని ప్రకటించటం ప్రారంభించినప్పటినుంచీ ఈ ఆశయసిద్ధికోసం ఆందోళన ప్రారంభమైనది.

కాంగ్రెస్ ఆందోళన

క్షణం న్యాయ, ప్రభుత్వ శాఖలను విడదీయాలని 1883 లో కాంగ్రెస్ తీర్మానించింది. ఆనాటి నుంచి ఈ కోరిక స్వాతంత్ర్యోద్యమంలో ముఖ్యాశయాలలో ఒకటి అనది. జిల్లా ఉద్యోగస్థులంతా విదేశీయులైఉన్నప్పుడు జాతీయోద్యమంలో ఈ కోరిక ప్రాధాన్యత వహించటం సహజమే. విదేశీయ మేజస్ట్రేటులు చట్టాన్ననుసరించి న్యాయ నిర్వహణ చేయటం లేదన్న అనుమానం విదేశ పాలనంకి దగ్గరుండేది. కాని ఇప్పుడా పరిస్థితులు లేవు.

ప్రస్తుతం మన ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులే ఉన్నారు. వారు న్యాయ నిర్వహణలో జోక్యంకలిగించుకుని, తాము ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజలపేలుకు ఖిన్నంగా ప్రవర్తిస్తారని అనుకోనవసరం లేదు. న్యాయశాఖను ప్రభుత్వశాఖనుంచి విడదీయాలనిన అవసరం ఇప్పుడేమీ లేదనే చెప్పవచ్చును. ప్రజా ప్రతినిధులైన మేము న్యాయశాఖలో జోక్యం కలిగించుకోవడానికి కానీ, చేతిలో పెట్టుకొనటానికి కానీ ప్రయత్నించము అయినప్పటికీ ప్రలోభం అన్నది న్యాయనిర్వహణకు ఆటంకం కలిగించవచ్చునేమోనని పస్తాయించి, సమస్యను సమగ్రంగా చర్చించి చివరకు సంస్కరణ చేయటానికి నిశ్చయించాము.

న్యాయ, కార్యశాఖలు పరస్పర విరోధులు కావు

ఈ సందర్భంలో నేనొక అంశాన్ని స్పష్టం చేయవలసివున్నది విదేశ పరిపాలన కింద పెరిగిన మన వాతావరణాన్నిపట్టి న్యాయశాఖను ప్రభుత్వశాఖ నుండి విడతీయాలన్న నినాదం అంత గొప్పదిగా పరిణమించింది. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత కూడా దేశంలోని మేధావులు-ముఖ్యంగా న్యాయవాదులు, ప్రభుత్వ మంటే ఇష్టంలేని ప్రతివారు-తాము ప్రభుత్వాన్ని నమ్మలేనట్లుగా న్యాయశాఖను విడదీయాలంటూ ఆందోళన జరుపుతున్నారు అయితే ప్రస్తుత పుఅరాచక పరిస్థితులలో ఇది జరిగితే శాంతిభద్రతలు భంగపడతాయని మరికొందరు అంటున్నారు. కాని ఈ రెండుభయాలూ, న్యాయశాఖ ప్రభుత్వ శాఖలు ఒకదానికొకటి విరోధులనీ, ప్రభుత్వశాఖను న్యాయశాఖ ఆటంకపరుస్తుందనీ నమ్మటంవల్ల వచ్చినవి. ఈ నమ్మకం చాలా పొరపాటు. న్యాయప్రభుత్వ నిర్వహణశాఖలు పరస్పర విరుద్ధాలు కావు ఒకదానికొకటి తోడ్పడేవి ఎంతోముందుకు వెళ్ళిన దేశాల్లో కూడా న్యాయశాఖను ప్రభుత్వ నిర్వహణశాఖనుంచి పూర్తిగా విడదీయట మంటు జరగలేదు.

ఇంగ్లండ్‌లో న్యాయశాఖాధిపతి ఐన లార్డ్ చాన్సెలర్ మంత్రివర్గంలోసభ్యుడు కూడా అందువల్ల న్యాయశాఖను, ఊరికనే అనుకున్నట్లుగా ప్రభుత్వశాఖనుండి పూర్తిగా విడదీయటం సాధ్యంకాదు న్యాయాధిపతులకు దేశంలో శాంతిభద్రతలను రక్షించవలసిన అవసరం ఎలరకన్నా తక్కువగా లేదు. నిజానికి ప్రభుత్వశాఖ కన్నా న్యాయశాఖకు ఆబాధ్యత ఎక్కువగా ఉన్నది మన అనుభవాలన్నీ, ప్రభుత్వంలో వివిధశాఖలను గురించి సక్రమంగా తెలియకపోవటంవల్లనే వచ్చినవి

న్యాయ, ప్రభుత్వశాఖలు సమోద్యతో పనిచేయకపోతే ఏ ప్రభుత్వమూ నిభాయించలేదు. న్యాయాధికారులకు వెనక ఉన్న అండ ఏమిటి? కోర్టుతీర్పును అమలు పరిచే అధికారం ఏది? ఆ అధికారం, ఆ అండ పోలీసుశాఖలోనూ, సైనికశాఖలోనూ ఉన్నది. ప్రభుత్వ నిర్వహణశాఖ ఉత్తరువులనుబట్టి ఈ రెండు శాఖలూ తమ అధికారాన్ని న్యాయాన్ని నిలపటానికి, న్యాయశాఖనూ నిలబెట్టటానికి వినియోగిస్తవి. న్యాయశాఖ ప్రభుత్వ నిర్వహణశాఖకు భిన్నమనుకోటం పబ్లిక్ హెల్త్ శాఖ ఉద్యోగులు, వైద్య శాఖ ఉద్యోగులు శత్రువులనుకోవటం వంటిది.

ప్రస్తుత సంస్కరణ

ప్రస్తుతం ప్రవేశపెట్ట బడుతున్న సంస్కరణల స్వరూపం ఈ విధంగా ఉంటుంది మేజస్ట్రేటులకర్తవ్యాలన్నీ న్యాయ విచారణ విషయాలు, ఇతర విషయాలు అని రెండు రకాలుగా విభజించ బడినవి. న్యాయ విచారణాంశాలను చూసే నిమిత్తం ప్రత్యేక తరగతి మేజస్ట్రేట్‌లను నియమిస్తున్నాము. వీరు ఇదివరకు పని జిల్లా కలెక్టర్ల అధీనంలో ఉండకుండా హైకోర్టులకు లోబడి ఉంటారు. పథకం పూర్తిగా అమలు జరిగేనాటికి ఈ 'జుడిషల్ మేజస్ట్రేట్' అందరూ న్యాయశాస్త్రంలో పట్టం పొందినవారే అయిఉంటారు. ఎక్కువ ఉద్యోగాలు న్యాయవాదులకు, మరికొన్ని ప్రభుత్వోద్యోగులలో న్యాయ శాస్త్రంలో ఉత్తీర్ణులకూ ఇవ్వబడతై. వీరు పనిని ఆసక్తితో చేసేట్లు ప్రోత్సహించే నిమిత్తం ప్రమోషన్లకు కావలసిన అవకాశాలన్నీ ఇస్తున్నాము.

సివిల్, మేజస్ట్రీరియల్ జుడీషరీ ఏకీకరణ

ఇంతవరకూ సివిల్ జుడిషరీ, మేజస్ట్రీరియల్ జుడిషరీ అని రెండు భాగాలుగా ఉన్న న్యాయనిర్వహణ శాఖ ఏకం చేయబడుతుంది. రెండింటి ఉద్యోగులు హైకోర్టు అధికారానికే లోబడి ఉంటారు

2 వ రకం మేజస్ట్రేటులు

కలెక్టర్ ఆతని కింది ఉద్యోగులు మరొకరకపు మేజస్ట్రేటులుగా కార్యవహరిస్తారు. పోలీసువారితోకలిసి శాంతిభద్రతలను కాపాడటానికీ, నేరాలను నిరోధించటానికీ వెనక ఉన్న అధికారాలన్నిటిలోనూ పనిచేస్తారు. ఈ విషయంలో పెద్దమార్పేమీ ఉండదు

ప్రజా గమనం అన్నది ప్రస్తుతకర్తవ్యాలలోకల్లా ప్రధానమైనది న్యాయ శాఖ స్వేచ్ఛగాఉన్నా లేకపోయినా, ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడలేకపోతే అదిపరిపాలించనేలేదు ప్రభుత్వ నిర్వహణశాఖోద్యోగుల ప్రభావానికిగురికాని స్వతంత్ర న్యాయశాఖోద్యోగులు ముద్దాయిల అనుమానాస్పదుల వ్యవహారాలను విచారణచేయించటానికి ఏర్పాటు చేశాము.

ఇంతమార్పునూ శాసనసభ చేతి ఒక్కశాసనాన్ని కూడా మార్పించకుండానే చేస్తున్నాము దీనివల్ల ఇకముందు చట్టాలను సవరించటం జరిగేటప్పుడు ఈ అనుభవాన్ని ఉపయోగించుకోవచ్చును

ప్రస్తుతం ఈమార్పును రెండు జిల్లాలలోనే ప్రవేశపెడుతున్నప్పటికీ 1950 సం॥ ముగిసేలోపుగా రాష్ట్రంలో సగభాగంలోనైనా దీనిని వ్యాపింపజేయగలమని విశ్వసిస్తున్నాము చేసినదాంట్లో ఉండే పొరబాట్లు అనుభవంమీద దిద్దుకోగలం.

ఈ సందర్భంలో నేను మాజీ న్యాయ శాఖామంత్రి భామ్యంగారు చేసినకృషిని ప్రశంసించవలసి ఉన్నది. న్యాయశాఖను ప్రభుత్వశాఖ నుండి విభజించే మార్గాలను నిశ్చయీకరిస్తూ ప్రశంసనీయమైన కృషి చేసిన రాజా అయ్యార్ కమిటీతో భామ్యంగారుకూడా ఎంతోపని చేశారు ఇప్పుడు మేము చేస్తున్నదంతా ముఖ్యంగా ఆ కమిటీ సిఫార్సు చేసినదే.

ఈ సంస్కరణకు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు హృదయపూర్వకంగా తోడ్పడ్డారు. ఈ పథకాన్ని పబ్లిక్ డిపార్ట్‌మెంట్ ఎడిమినల్ సెక్రటరీగా పనిచేసిన జస్టిస్ బాలకృష్ణ అయ్యర్‌గారు తయారుచేశారు. వారికి నా కృతజ్ఞతలు॥ సుబ్బరాయన్ హోం మంత్రిగా ఉన్నప్పుడు మంత్రివర్గం తరపున దీనిని పరిశీలించారు.

ఈ సంస్కరణకై ఉద్విగ్నులైన వారి ఆశయాలన్నీ నా కాలంలో ఫలించినందుకు నేనెంతో గర్విస్తున్నాను"

చెంగల్పట్ జిల్లాలో అమలు

ప్రధాన న్యాయమూర్తి ఉపన్యాసం

చంగల్పట్టు, అక్టోబరు 2. "ప్రజాస్వామికములో కార్యవర్గము అధికారదుర్వినియోగము చేయకుండా నిరోధించుటకు స్వతంత్రమైన న్యాయపాలన వుండుట అవసరము. నేడు అమలు జరుగుతున్న న్యాయ కార్యశాఖల విభజనవల్ల న్యాయ పాలనకు స్వతంత్రం లభించగలదు" అని ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారుగారు న్యాయ కార్యశాఖల విభజన ప్రణాళికలను ప్రారంభించుచు చెప్పిరి.

ప్రధాన న్యాయమూర్తి రాజా సర్ జస్టిస్ శ్రీ పి. యస్. రామస్వామి ఐ సి యస్ కలెక్టరు శ్రీ యస్. రాజగోపాలయ్యంగార్ సి యస్ పి శ్రీ యస్. విజయరంగం స్థానిక యం. యల్. ఎ స్థానిక ఉద్యోగులు స్వాగత మిచ్చిరి

గౌ॥ ప్రధాన న్యాయమూర్తికి శ్రీ పెరుంబుదూర్, తిరుపల్లూరు దేవాలయములవారు, పూర్ణకుంభముతో సన్మానించిరి

మదరాసు బార్ అసోషియేషన్ అధ్యక్షుడు శ్రీ వి. వి. శ్రీనివాసయ్యంగార్, న్యాయమూర్తులు పి వి బాలకృష్ణయ్యర్, డబ్ల్యు యస్. కృష్ణస్వామినాయుడు, మ్యూక్ హజరైరి

చెంగల్పట్టు బార్ అసోషియేషన్ కార్యదర్శి శ్రీ యస్ రామనాథఅయ్యర్ స్వాగతోపన్యాస మిచ్చిరి

పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ యం భక్తవత్సలంగారు ఉపన్యసించిన తరువాత పబ్లిక్ సెపరేషన్‌శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ పి. యస్ రామచంద్రన్ ఐ సి యస్. ఈ సందర్భమున వచ్చిన సందేశములను చదివిరి.

భారత ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఉపప్రధాని సర్దార్ వల్లభ్‌భాయి పటేలు, రాష్ట్రపతి డాక్టరు పట్టాభి సీతారామయ్య, రాజ్యాంగపరిషత్ అధ్యక్షుడు డా॥ రాజేంద్ర ప్రసాద్‌గార్లు సందేశములు పంపిరి

ప్రధాన న్యాయమూర్తి రాజమన్నారుగారి ప్రసంగం

మదరాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారుగారిట్లు చెప్పిరి

నేడు మనదేశ న్యాయపరిపాలన చరిత్రలో మహా ఉత్కృష్టమైనదినము. ఇటీవల కాలములో జరిగిన న్యాయపరిపాలన సంస్కరణలోకల్లా క్రిమినల్ న్యాయ సంస్కరణ, అతి ప్రధానమైన సంస్కరణ ప్రారంభమవుతున్నది. దాదాపు శతాబ్దము నుండి అమలులోవున్న క్రిమినల్ నీతి పరిపాలన పుట్టుపూర్వోత్తరములు గూర్చి చెప్పవలసిన సమయంకాదు. చెప్పటకు సమయములేదు. రాజకీయుద్యోగులు, పరిపాలకులు, నేడు ప్రారంభించబడుతున్న సంస్కరణ అవశ్యకతనురించి నిమ్నస్థగ చెప్పియున్నారు వీరి అభిప్రాయము మన భావి రాజ్యాంగములో నొక మరుగుకూడ అంగీకరించబడినది. జాతీయ ప్రతినిధులు చెప్పతూవచ్చిన ఈ సంస్కరణను మదరాసు ప్రభుత్వము అమలుజరుపనిశ్చయించినది. తదితర విషయములలో వలెనే ఈ విషయంలో కూడా మదరాసు ముందంజవేసింది ఇది గర్వించతగిన విషయం. రాజ్యాంగనీతిలో అధికార విభజన అతి ప్రధానవిషయం. ఈ సిద్ధాంతము ప్రభుత్వ విధులను శాసన నిర్మాణము, కార్యవర్గము, న్యాయ పరిపాలనలక్రింద విభజించుటపై ఆధారపడినది ప్రభుత్వశాఖలలో నొకటి మరొకదాని స్థానంలోకి మించిన తతిమా రాజ్యాంగం ఉల్లాసీనా అవుతుంది ఒకశాఖ మరొకశాఖతో సహకరించనియెడల రాజ్యాంగం స్తంభించిపోతుంది హద్దులకు లోబడి ఒకదానిపై నొకటి ఆజమాయిషీగా వుంటుంది ప్రజాస్వామ్యములో అధికారం ప్రజాధీనమై ఎన్నుకోబడిన ప్రతినిధుల్వారా అమలుజరుగుచుండును పై మూడువిధులలో మనకు చెందినవి న్యాయ కార్యశాఖలు కార్యశాఖకురాజ్యనిర్వహణలో విస్తృతాధికారములు, శాంతిభద్రతలు, కాపాడుట మొదలగు విధులుగలవు కార్యశాఖకు శాసనముల ద్వారా అధికారములు సంక్రమించును రివిన్యూ వసూలుచేయుట లాంటి అధికారములు సార్వభౌమత్వ సంక్రమణవల్ల వచ్చినవి.

న్యాయపాలన దేశములోని శాసనములను అమలు జరుపుచు తగాదాలను పరిష్కరించి తీర్పుచెప్పుటకు సంబంధించియున్నది శాసనము నిర్వచనము కూడ న్యాయపాలనలో నొకభాగము శాసనములు చేయుట విధానములను నిర్ణయించుట న్యాయశాఖపనికాదు ప్రజలకు, ప్రభుత్వమునకు కూడ న్యాయశాఖ అవసరము.

వెల్లూరులో ప్రధాని, ఇక్కడ నేను ప్రారంభించుచున్న సంస్కరణ "న్యాయ కార్యశాఖల విభజన" అని వర్ణించబడినది అంటే ప్రభుత్వ ప్రధానవిధులు రెంటిని విడదీయుట అని అర్థము ఈ విభజన ఫలితము మూడు విధములుగా వుంటుంది,

(1) ఒకవ్యక్తి ప్రభుత్వ విధులలో మూడింటిలో ఒకదానికి మించి చెందియుండకూడదు

(2) ప్రభుత్వములోని ఒకశాఖ మరొకశాఖపై అధికారము వహించుట గాని, మరొకశాఖ విధులను చలాయించుటగాని జోక్యము చేసుకొనుట కూడదు

(3) ప్రభుత్వశాఖకు మరొకశాఖ విధులను చలాయించ కూడదు.

నేడు అమలు జరుపుచున్న సంస్కరణ మూడవ అంశముక్రిందకు రాదని చెప్పవచ్చును అయితే మొదటిరెండు అంశములక్రిందకివచ్చును ప్రస్తుతము కార్యవర్గ న్యాయవిధులను ఒకవ్యక్తి చూచుచున్నాడు ఇంగ్లండులో ఒకవ్యక్తి న్యాయ కార్యశాఖలకు చెందియుండదు న్యాయశాఖ కార్యశాఖకు అదనముగాదు కార్యశాఖ న్యాయశాఖతో జోక్యం చేసుకొనదు న్యాయకార్యశాఖల విభజన కమిటీ నివేదికలో ఈ విషయం స్పష్టం చేయబడినది ప్రజాస్వామికములో కార్యవర్గం అధికార దుర్వినియోగమును నిరోధించుటకు స్వతంత్రన్యాయపాలన అవసరం జ్యూడిషియల్ మాజిస్ట్రేటులను హైకోర్టు అధీనము చేయుటవలన క్రిమినల్ న్యాయపాలన స్వతంత్రమవుతుంది

న్యాయ, కార్యవర్గ విధులు భిన్నములనిలార్డు మెకాలే ఏనాడో చెప్పియున్నాడు. దీనిబట్టిభిన్న విధులగల ఉద్యోగాలను ఒకవ్యక్తి క్రింద వుంచకూడదనే వాదమువుంది విభజనఅనంతరం న్యాయ కార్యశాఖల ఉద్యోగులు అభివృద్ధి అవుటకు అవకాశము లేర్పడగలవు.

నేడు ఆరంభమవుతున్న ఈ సంస్కరణ అనతికాలములో రాష్ట్రమంతకూ వ్యాపించగలదని ఆశించుచున్నాను. అప్పుడే రాజకీయపేత్తలు, జాతీయనాయకులు చెప్పతూవచ్చిన సంస్కరణను మదరాసు ప్రభుత్వము అమలుజరిపినది అవుతుంది న్యాయ, కార్యశాఖల విభజనను అమలు జరిపే అవకాశం కల్గించినందు కెంతయు సంతోషము, జాతిపిత మహాత్మాగాంధీ జన్మదినముకంటె మంచి ముహూర్తము ఈ ప్రణాళిక అమలుకు లభించదు అని అన్నారు.

ఆదోనితాలూకాలో వరదలవల్లనష్టం

ఆదోని, సెప్టెంబరు 30 ఇటీవలవర్షము వల్ల ఆదోనితాలూకా చిన్నతుంబళం చెరువునీళ్ళు గట్టుపై 8 అడుగులమేరకు ప్రవహించినందువల్ల దానిక్రింద సాగుబడి 600 ఎకరములలో నీళ్ళుప్రవహించి పైరు పూర్తిగాదెబ్బతిన్నది, దీనివల్ల సుమారు రు 60 వేలనష్టమని తేలుచున్నది, ఊరిలో ఇండ్లుసగానికిపైగా నేలమట్టమైనది, ప్రాణనష్టమేమి కలుగలేదు (స్వ వి)

వెంకటగిరి

స్థానిక హరిజనసంఘం తరపున సెప్టెంబరు 30 న హరిజన దినోత్సవము జరిగినది, కాంపాశెం అరుంధతీయ హరిజనపాలెము నుండి బాపూజీ చిత్రపటమును ఊరేగించుచు స్థానిక డిప్యూటీ తాశీల్‌దారు వారి ఆఫీసుకు తీసుకువచ్చిరి, హరిజన బాలబాలికల ఆటపాటలు జరిగెను, గెలిచినవారికి బహుమతులు పంచిపెట్టబడెను, యిందులో కె, మణ్యుఖం (యం, ఎల్, ఏ,) పట్టణ తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు డిప్యూటీ తహశీల్‌దార్, తాలూకా సప్లయి ఇన్‌స్పెక్టరుగారలుపాల్గొన్నారు.

హైదరాబాదులో సర్వసేనానిపదవి రద్దు

హైద్రాబాదు, అక్టోబరు 1 హైద్రాబాదు సంస్థానసేనల సర్వసేనానిపదవిని ప్రభుత్వం రద్దుచేసిందని నేడు తెలిసింది. హైదరాబాదుపై పోలీసుచర్య జరుగక ముందు బీరార్ యువరాజు సంస్థాన సర్వసేనానిగా వుండేవాడు

సంస్థాన సేనలసంఖ్య 18 వేల నుండి 10 వేలకు, ఖర్చు 6 కోట్ల రూ॥ నుండి 3 కోట్లకు ఇరవల తగ్గించబడింది.

హైదరాబాదు సైన్యంలోని దీర్ఘకాల ధరఖాస్తులలో ఒకటైన బ్రిగేడియర్ అహ్మద్ అల్రాఫ్ సేటితో మేజర్ జనరల్ చేయబడ్డారు. ఇకమీద ఈయన సంస్థాన సేనాపతిగా వ్యవహరిస్తారు

మిలిటరీ గవర్నరు చౌదరీ, ముఖ్యసివిల్ పరిపాలకుడు డి యస్ బాఫ్లా నేడు ఢిల్లీనుంచి తిరిగివచ్చారు.

'నల్లగొండజిల్లాలో కమ్యూనిస్టుల నిర్మూలనం

సికంద్రాబాద్, అక్టోబరు 1 నల్లగొండజిల్లాలో వర్షాలు రాగానే కమ్యూనిస్టుల ఉద్ధృతం ఎక్కువావచ్చునని అనుకున్నారు, కాని పోలీసులు, సైన్యాధికారులు కలిసిపర్యటలు తీసుకోవడంవల్ల-కమ్యూనిస్టుప్రమాదం తగ్గిపోయిందని తెలుస్తున్నది

కమ్యూనిస్టు దాడులనే ప్రజేశాలన్నీ శోధించడంవల్ల, అనేకమంది కమ్యూనిస్టులను, నిర్బంధించడము జరిగింది చాలా మందు గుండు సామానుకూడా పట్టుకున్నారు.

నల్లగొండ, గుంటూరుజిల్లా అధికారులు, విజయవాడలోని ప్రత్యేకపోలీసులనీ బందిచేసి, కలిసి కమ్యూనిస్టులను ఏరివెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు. పల్లెటూళ్ళలో సాయుధ ప్రజారక్షణదళాలు ఏర్పడుతున్నాయి.

వర్తకోద్యోగుల బాధ్యత

వల్లూరి బసవరాజుగారి హితబోధ

వరంగల్, సెప్టెంబరు 27: గత రెండు దినములనుండి జరుగుచున్న, స్థానిక వర్తకోద్యోగసంఘ నవమవార్షికసభ నేడు సమాప్తమైంది; సభకు వల్లూరు బసవరాజు గారధ్యక్షత వహించారు. సుమాస్తాలందరు తమ యజమానులతో చక్కని వర్తనం తీసుకొని వచ్చిదొంగవ్యాపారం చేయకుండా చేయటంద్వారా ప్రజలకు ప్రభుత్వానికి తోడ్పడాలని అధ్యక్షుడు స్థానికప్రముఖులు, ఉపన్యసించారు

గతరాత్రి వరంగల్ పోస్టాఫీసులో దొంగతనం జరిగింది సుమారు రు 300/- లు రొక్కము, రు 2000/- లు విలువచేసే రిజిస్టర్‌లు అపహరింపబడినట్లు విచారించగా తెలిసినది. దర్యాప్తుజరుగుచున్నది.

ధండారు నాగభూషణరావుగారి అధ్యక్షతన స్థానికవిద్యార్థుల సమావేశం ఇటీవల జరిగింది. విద్యార్థి నాయకుడు నరసింహారావుగారు మాట్లాడుతూ, సంస్థానంలో శాంతియేర్పడువరకు విద్యార్థులు ఎట్టి రాజకీయాల్లోను పాల్గొనరాదని తమ అభిప్రాయమనిరి తర్వాత ఎన్నికలసందర్భంలో విద్యార్థులు వీవిధంగా వ్యవహరించాలో ఎం ఎస్. రాజలింగంగారు వివరించారు.

జి. ఎస్. మేల్కోట్ ప్రసంగం

సంస్థాన కాంగ్రెసు కార్యవర్గసభ్యుడు డాక్టర్ మేల్కోట్ ఈమధ్య ఇక్కడ ఒకసభలో ఇట్లా ఉపన్యసించారు: కార్మికుల సుమాస్తాల కష్టములను నివారించుటకు సాధ్యమైనంత కృషి చేస్తాను. దేశములో ఉత్పత్తి సాధనాలు కొరతగా యుండేటే, దానిపై విధ్వంసన, సమ్మెలు మొదలగు ఉత్పత్తి నిరోధ కార్యక్రమాలను అనుసరించటం మానుకోవాలి. చట్టబద్ధమైన కోరికలు తద్వ్యతిరేకమగు కోరికలంటూ రెండువుంటాయి. తన వ్యక్తిత్వానికి, జీవన విధానానికి, లోటురాకుండా ఆత్మపోషణకై కార్మికుడుకోరే కోర్కె చట్టబద్ధమూ, దేశాభివృద్ధికరమూ,అవుతుంది కాని, మేనేజిమెంటును, తమ అవసరాలకన్న ఎక్కువగా కోరడం, సమ్మెలు చేయడం, యిలాంటి విధానాలు అభివృద్ధి నిరోధకరములు, దేశభక్తి ప్రపూరితాలై నిర్మాణానికి తోడ్పడే కార్మికులు కోర్కెలు ఎవరూ తృణీకరింపజాలరు. కార్మికులు, సుమాస్తాలు యీవిషయాలను ఆలోచించి తమనీతిని, భాధ్యతను పెంపొందింపచేసుకొనటం, తద్వారా ప్రభుత్వమువలన ఆర్థిక పునర్నిర్మాణం చేయించెలా చేయాలి

రాయలసీమ నెల్లూరు జిల్లాల పంచాయతీల మహాసభ

నెల్లూరు, అక్టోబరు 1 రాయలసీమ నెల్లూరు మండలముల పంచాయతీల మహాసభ యీనెల 9 న నెల్లూరు పురమందిరంలో నరసింహ దేవర సత్యనారాయణగారి అధ్యక్షతను జరుగును. శ్రీ నీలం సంజీవరెడ్డి గారు సభను ప్రారంభిస్తారు.

కమ్యూనిస్టు చైనా కొత్త జెండా

హాంకాంగు, అక్టోబరు 2: పీపింగులో కమ్యూనిస్టు ప్రభుత్వం నెలకొన్నట్టు నూతనోటూంగు ప్రకటించగానే నిన్న హాంకాంగులో మొదటిసారిగా కమ్యూనిస్టు చైనా కొత్తజెండా ఎగురవేయబడింది

ఈ జెండా ఎర్రగా ఉండి, ఎడమ కోణంలో అయిదు పసుపు పచ్చని నక్షత్రాలు కలిగి ఉన్నది" హ్వాషియాంగ్ పావో అనే కమ్యూనిస్టు పత్రిక కాగితంతో చేసిన ఈ కొత్త జెండాలను పంచిపెట్టింది ఇక్కడ అనేక కార్మికశాఖాలయాలపై ఈ జెండా ఎగురవేయబడింది.

హిందూపురంలో ప్రాథమిక విద్యా శిక్షణాలయము

హిందూపురం, సెప్టెంబరు 30 మదరాసు ప్రభుత్వ మాన్య విద్యా విధానము ప్రకారం ప్రాథమిక విద్యను బోధించుటలో శిక్షణ గరుపుటకై ఇచ్చట ఒక శిక్షణాలయము ప్రారంభింపబడినది. ప్రస్తుతము ఈ శిక్షణాలయము పూర్వము ఐయంటిసి వారుండిన భవనములో నెలకొల్పబడినది సేవా మందిరమువద్ద శిక్షణాలయము కొరకై నిర్మింపబడుచున్న భవనములు పూర్తికాగానే అచటికి మార్చబడుతుందని తెలియుచున్నది. శిక్షణాలయములో జూనియరు, సీనియరు అని రెండు వర్గములుండునని, ఒక్కొక్క దానిలో 40 మంది అభ్యర్థులకు శిక్షణ యివగలదని, ఒక్కొక్క అభ్యర్థికి మాసమునకు పదునెనిమిది రూపాయల వేతనము ఇవ్వబడునని తెలియుచున్నది. హాస్టలు సౌకర్యములుకూడ ఏర్పాటు చేయుదురని తెలియుచున్నది. శిక్షణాలయము కొరకున్ను, హాస్టలు కొరకున్ను 6700 రూపాయల కలవగల సామగ్రి కొరకు ఉత్తరువులు పంపబడినవట, కల్లూరు సుబ్బారావు జనాబ్ మహమ్మదు ఇస్మాయిలు యం యల్. ఎరసింహం గార్లు సభ్యులుగాకల ఒక సంఘ అభ్యర్థుల దరఖాస్తులు పరిశీలించి వారి నియామకం చేయుచున్నారు. తరగతులలు, హాస్టలును అక్టోబరు 5 తేదీనుండి ప్రక్రమముగ పని చేయునని తెలియుచున్నది (స్వ వి)

హరిజనాభివృద్ధి

అనంతపురం జిల్లాలో హరిజనాభివృద్ధికి ముఖ్యముగా నీటివసతికి లేబరున్కూళ్ల స్థాపనకు, భూములు, నివాసస్థలములు ఇచ్చు విషయమునను, విద్యార్థులకు వసతి గృహము లేర్పరచుటలోను ప్రభుత్వము శ్రద్ధ తీసుకొనునట్లు చేయుటకు హరిజన వర్కర్లు సమావేశమువారు ప్రభుత్వము వద్దకు బి అంజినప్పగారి అధ్యక్షతన 7 కరాయబారవర్గము పంప తీర్మానించిరి. ఆక్టోబరు మూడవతేదీన రాయబారము వారిని కలుసుకొనుటకు మంత్రిగారు అంగీకరించిరని తెలియుచున్నది.

జిల్లా కోఆపరేటివ్ హోల్‌సేలు స్టోర్సు

పరిపాలనా నివేదికపై తీవ్ర వాదోపవాదములు

అనంతపురం, సెప్టెంబరు 28 ఈజిల్లాలో ఆపరేటివ్ హోల్‌సేల్ స్టోర్సు తాలూకు 1947-48 సంవత్సరము పరిపాలనా నివేదికను ఆడిటు సర్టిఫికేటును అంగీకరించుటకై నిన్న జనరల్ బాడీ సమావేశము జరిగెను. అరగంటసేపు తీవ్ర వాదోపవాదములు జరిగి కొంతమంది సభ్యులు లేచి పోవుట తటస్థించెను. 38 లక్షల వ్యాపారము చేసినప్పటికిని స్టోర్సు లాభములో పని చేయక పోగా, నష్టమును భర్తీపెట్టుటకు బిజిపెస్ రిజర్వు నుండి 44 వేల రూపాయలు అడ్జస్టు చేసి లాభ నష్టములు సమముగ చూపియుండుటపై సభ్యులు తీవ్ర అసంతృప్తి వెల్లడించిరి. తర్వాతఅధిక సంఖ్య చే పరిపాలనా నివేదిక ఆమోదింపబడెను స్టోర్సు ప్రెసిడెంటు యం. మల్లిరెడ్డిగారు అధ్యక్షత వహించిరి. 526 మంది మెంబర్లలో 267 మంది హాజరైరి. తర్వాత యం మల్లిరెడ్డి, బి రంగనాథం, పి. లక్ష్మయ్య, యస్. రామయ్య, జి. రామచంద్రారెడ్డి, బి. పంతివరెడ్డి, జి. పుల్లన్న, పి. అప్పిరెడ్డి, చెంచయ్య, బి. బసప్ప, జి యల్. శర్మ, కే వి. నారాయణరెడ్డిగార్లు డైరెక్టర్లుగ ఎన్నికయిరి.

"సాహిత్య సమితి" స్థాపన

ఈ పట్టణములోని ఆంధ్రభాషాభిమానులు పలువురు 25-వ ఎ నాగభూషణరావుగారి అధ్యక్షతన సమావేశమై పౌరస్వతాభివృద్ధికి పాటుపడుటకై 'సాహిత్య సమితి' అను పేర నొకసంఘమును స్థాపించిరి సమితి కార్యక్రమమును నిర్ణయించుటకొని నాగభూషణరావుగారిని అధ్యక్షుల

ఈ నాటి మహారాజునకు సయితము జీవిత భీమా అవసరము

మీకు ఇది మిక్కిలి అవసరము

జీవితము, అగ్ని, మోటారు నౌకా, ఆకస్మిక ప్రమాదము.

పాలసీ దారులకు చెల్లింప బడిన మొత్తము—8 కోట్ల 5 లక్షల రూపాయల పై చిలుకు.

మొత్తపు ఆస్తి—8 కోట్ల రూపాయల పై చిలుకు.

హెడ్డాఫీసు అజ్మీర్

మద్రాసు ఆఫీసు: 304-306 తంబుచెట్టి వీధి

ఇతరచోట్లగల బ్రాంచీలు విదేశపు ఆఫీసులు.

ఏ జె వీ ఆ.

అలహాబాద్ కాన్పూర్
అహమ్మదాబాద్ లక్నో
ఆగ్రా నాగపూర్
బెంగుళూరు పాట్నా
చిట్టగాంగ్ సికింద్రాబాద్
బెజవాడ తిరుచునాపల్లి
బొంబాయి విశాఖ (కొలంబో)
కోయంబత్తూరు కరాచీ (నైరోబి)
ఢిల్లీ హాలండ్
కలకత్తా లక్సెంబర్గ్
ఫరీదాబాద్ బెల్జియం
గౌహాతి (అంట్వర్పు)
హుగ్లీ లండన్ (యు కే)
ఇండోర్ న్యూయార్క్
జలపాయిగురి (యు ఎస్ ఏ)

ప్రభుత్వోద్యోగిపై లంచగొండి నేరం

నిందితుడు నిర్దోషి అని తీర్పు

కర్నూలు, సెప్టెంబరు 26 లోగడ ఇక్కడ అగ్రికల్చరల్ డిమాన్స్ట్రేటరుగా పనిచేసిన టి వి కృష్ణస్వామి రావుగారిపై ఆరోపింపబడిన లంచగొండి నేరపుకేసును జిల్లా సహాయ సెషన్సుజడ్జి విచారణచేసి, నిందితుడు నిర్దోషి అని తీర్పు చెప్పిరి. పోలీసువారు 161-వ సెక్షనుప్రకారం కేసు పెడితే, లంచం ఇచ్చినవారిపైనా, పుచ్చుకొన్న వారిపైనా కూడా పెట్టాలని ఈ కేసులో అట్లా జరగలేదనీ, సి. ఐ. డి ఇన్‌స్పెక్టరుకు నిందితునిపైని తర్వాత కలదని, అందు అట్లనే కేసు పెట్టినాడనీ బుజువయినదని వ తీర్పులో తెలిపిరి.

అమెరికా రబ్బరు నిల్వలు

మిచిగాన్, అక్టోబరు 1 'ఏదైనా క్లిష్ట పరిస్థితి యేర్పడి, రబ్బరు పండించే దేశాల నుంచి మాకు దిగుమతులు వచ్చే సావకాశం యేర్పడితే ఆ పరిస్థితి ఎదుర్కోవటానికి గాను, అమెరికా యిప్పటి నుంచీ, సహజంగా ఉత్పత్తి అయ్యే రబ్బరును నిల్వ చేస్తుంది మా పరిశ్రమల వల్ల ఉత్పత్తి కాగల సింథెటిక్ రబ్బరు మొత్తాన్ని కూడా లెక్క చూచుకుని మా దేశ భద్రతలకు కావలసినంత వరకు నిల్వ చేసుకుంటాం, ఆ పైని అంతర్జాతీయ వ్యాపారంలో కావలసిన రబ్బరుకు సహాయం చేస్తాం' అని సింహళంలో అమెరికా రాయబారిగా నియమించబడిన అధికారి ఈ వేళ యిక్కడి తెలియజేశారు.

జపాను చేరిన "ఇందిర"

పండిత నెహ్రూ బహూకరించిన ఏనుగు

టోకియో, అక్టోబరు 1 భారతప్రధాని పండిత నెహ్రూగారు జపానులోని బాలికల విజ్ఞప్తిని మన్నించి "ఇందిర' యను ఆడ ఏనుగును భారతదేశమునుండి జపానుకు బహుమానముగా పంపిరి. టోకియో నగరములోని జంతుప్రదర్శనశాలలో యిది ఉంచబడెను. జపాను పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు సుమారు పెయ్యి మంది హాజరైయుండగా జపాను ప్రధాన మంత్రియగు షిగెరు యోషిడాగారు యీ ఏనుగును కృతజ్ఞతా పూర్వకముగా స్వీకరించిరి. ఈ ఏనుగు 15 సంవత్సరముల వయస్సుగలది. గత సంగ్రామ కాలమందు టోకియో నగరములోని యూనో జంతుశాలయందు కూడు ఏనుగులుండెనుకాని, టోకియోమీద బాంబులు పడగల వనెడి భయముచేత ఆ మూడు ఏనుగులను జంతు ప్రదర్శన శాలాధికారులు మేతపెట్టక సుష్కింపజేసి చంపిరి.

జపానుపిల్లలకు పండిత నెహ్రూగారు యీ క్రిందిరీతిగా ఒక సందేశమునుపంపిరి "మీరు పెరిగి పెద్దవాళ్ళయిన పిమ్మట, మీరు మీ దేశమునకు సేవచేయుటయేగాక, ఆసియాఖండ మంతటను శాంతి సహకారములను ప్రోత్సహించుటకు కృషిచేయవలెను. జపానులోనున్న భారతీయ రాయబార వర్గమునకు అక్టోబరు అధిపతిగానున్నది. జి. ముల్లర్కారు గారు జపాను ప్రధాని యోషిడాగారికి పండిత నెహ్రూగారి సందేశమును అందజేసిరి. యోషిడాగారు ఏనుగుపీలువిూద చురచి దానికి మేతగా కొన్ని అరటిపండ్లు పెట్టిరి. పండిత నెహ్రూగారు యీ ఏనుగును భారతదేశములోని పిల్లలు జపానులోని పిల్లలకు పంపిన బహుమానముగా పరిగణించవలెనని ప్రపంచములో ఏ రాజ్యమందలి పిల్లలైనను అనేక విషయములలో పోలియున్నారు వారు పెద్దవారైనప్పుడే మున్నత్వములవా రసుచుందురు. దురదృష్టవశాత్తు వారు తగవులాడుకొనుట ప్రారంభింతురు అని నెహ్రూ తన సందేశములో వ్రాసెను.

లాటిస్ బ్రిడ్జి పునర్నిర్మాణం

మదరాసు, సెప్టెంబరు. 29. అడయారు సమీపములో వున్న లాటిస్ బ్రిడ్జిని పునర్నిర్మించుటకు ప్రభుత్వం నిశ్చయించినది. ఇందుకు 70 వేల రూపాయలు వ్యయం అంచనా వేసిరి.

న్యూయార్కు దూది

న్యూయార్కు, అక్టోబరు 1.

అక్టోబర్ 29 67/29 67 డిసెంబరు 29 55/29 55 మార్చి 29.52/29.52 మే 29 43 / 29.45 జూలై 28 95 / 28 95 అక్టోబర్ 27 17/27 19 డిసెంబరు 27 09/27 09 మార్చి 27 02 బిడ్ 27 04 ఆస్క్డ్.

మిడ్లింగ్	హోజరు	30 29
డిసెంబరు	(గరిష్ఠధర)	29 66
	(కనిష్ఠధర)	29 55

మద్యనిషేధ విజయం

మద్రాసు ప్రధాని రేడియో ప్రసంగం

చెన్నపట్నం, అక్టోబరు 2 "చెన్నరాష్ట్రమంతటా క్రిందటి గాంధీజయంతి నాడు ప్రారంభించిన సంపూర్ణ మద్యనిషేధం విజయమైంది. ఇందువల్ల ఎన్నో కుటుంబాలు హాయిగా గుండెమీద చెయ్యి వేసుకుని నిద్రపోతున్నవి ఇది జయప్రదమగుటకు తోడ్పడిన ప్రజలూ, అధికారులూగూడా అభినందనీయులు భారతదేశములో మద్యనిషేధమను సంఘ సంస్కరణను అమలుపరచిన చెన్నరాష్ట్రం ఎంతయు గర్వించదగియున్నది" అని మద్రాసు ప్రధాని కుమారస్వామి రాజాగారు గత రాత్రి మద్రాసు రేడియోద్వారా ప్రసంగము చేయుచూ తెలిపిరి.

కుమారస్వామి రాజాగారు తమ ప్రసంగములో ఇటుల తెలిపిరి - "ప్రజలు ఈ సంస్కరణకు విరోధులై ఉండినచో మద్యనిషేధము ఎంతయో విఫలమైపోయెడిది. గాని ప్రజాభిమతము దీనికనుకూలముగా నున్నందున ఇది జయప్రదమైనది. అధికారులు గూడా అదేవిధముగా ఉత్సాహము చూపినందున దట్టము లూర్తిగా సఫలమైనది. మొదట్లో దీనికెంతయో ప్రతిఘటన వచ్చినను క్రమముగా అది చల్లారిపోయినది నీటిలో మునిగిపోతూన్నవాడికే చేయి అందించవలెన. త్రాగుబోతులు తొట్కు తిందనాలు, భార్యలను హింసించు దృశ్యములు ఏడాదిగా మనరాష్ట్రమున లేవు. ఈ సంస్కరణ సంఘమునకు నైతిక విజయము చేకూర్చినది.

అయితే భాలాచోట్ల దొంగసారాయి వంటకము జరగుతున్నదని ఒప్పుకొనక తప్పదు. 5 కోట్ల జనాభాగల దేశమునందు 2 800 కేసుల దొంగసారాయి వంటకము. 300 గీత, 70 రవాణా, 130 గుప్తముగా ఉంచుకున్న కేసులు మాపమునకు సగటున పట్టుబడుట అంతి లక్ష్యము చేయదగినది గాదు. ఈ అంకెలు ప్రభుత్వ ఉద్యోగుల అప్రమత్తతను, వానిని జయప్రదము చేయవలెనని ప్రజల అంతరంగము బోధపడుచున్నదిగాని వేరుగాదు. ప్రజల ఆర్థిక స్థితిని బాగుచేయుటకు ప్రభుత్వము పాటుపడుచున్నది. దక్షిణ కెనడా, సులబారు, కోయంబత్తూరు, తిరునల్వేలి, రామ్నాడు, పశ్చిమ గోదావరి, మద్రాసు నగరాల్లో గీత గాండ్రకు వృత్తికల్పించుట సమస్యయైనది. వృత్తికల్పించు వ్యాసంగము బోధ్యత రెవన్యూశాఖనుంచి సహకార శాఖకు మార్పించడమైనది గత సాలున లక్షా 63 వేల గీత గాండ్రకు వృత్తులు కల్పించబడినవి. 1,600 చెల్లాం సహకార సంఘాలు, 120 పాలసప్లయి సంఘాలు, 20 గృహపరిశ్రమ సంఘాలు నేడు పని చేయుచున్నవి. భూమిలేనప్పటి 700 మంది గీతగాండ్రకు 800 త్రాగుడు అలవాటు ఉండినవారికి 2,300 ఎకరాలు సాగు కివ్వబడెను 1,160 ఎకరాలలో సాగుజర్గుచున్నది. సంఘాలలో హెచ్చు మేర్లు ఇందుకు సంబంధించినవారినుంచే వచ్చినది ప్రభుత్వం వారు ఋణాలూ, విరాళాలక్రింద కొంత మొత్తము నిచ్చియుండిరి. నృత్యములు, ఆటలు పాటలు నాటకములు, కాలక్షేపాదికములు రేడియోలో ఏర్పాటు చేయబడినవి 16 కోట్లు రెవిన్యూ నష్టము వచ్చిననూ ఈ పాప ద్రవ్యమునకు మించిన మొత్తం ప్రజలదగ్గిర మిగిలిపోయినది. 33,000 హుండీ పెట్టెలలో 4 62 లక్షలు ప్రజలు దాచుకొన్నారు ఈ ఉద్యమజనకుడు రాజగోపాలాచారిగారికి, దానిని క్రమముగా అమలుచేసిన ప్రకాశం, రెడ్డియారు ప్రభృతులకు నా కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాను ఈ సంస్కరణలవల్ల ఎన్నో కుటుంబములందు కల కంటల కన్నీరు ఒలకకుండా సుఖముగా సౌభాగ్య సంపదలతో అలరారుచున్నారు సంపూర్ణ మద్యనిషేధ ప్రియుడైన గాంధీ మహాత్ముని కి అనన్యసామాన్య స్మారకచిహ్నమును నిర్మించినాము. దీనిని దిగ్విజయము చేయవలసినదని మహాత్ముని నామము తలచి ప్రజలకు మరొకసారి విన్నవించుచున్నాను.

చెన్నపురి ఆంధ్ర ముదిరాజ సంఘం

మదరాసు, అక్టోబరు 1 మదరాసులో తరతరాలుగా వుంటూ వుండిన సుమారు వంద మంది ముదిరాజులు శ్రీమామిడి అంజయ్య రాజా అధ్యక్షత క్రింద సమావేశమై బీద విద్యార్థులకు విద్యాసౌకర్యములకు గాను ముదిరాజు సంఘమును స్థాపించుటకు నిశ్చయించిరి.

ముదిరాజు కులస్థులు మదరాసులో సుమారు అయిదువందలు కలరు తరువాత శ్రీ జంగం గంటి నాగయ్య రాజు అధ్యక్షుడుగను, మామిడి అంజయ్య రాజు ఉపాధ్యక్షుడుగనూ, శ్రీ అనుమాల శేషగిరి రాజు కార్యదర్శిగనూ చెరుకూరి వెంకయ్య రాజు కోశాధిపతిగను ఎన్నుకోబడిరి.

ఒంగోలు తుపాను బాధితులకు సహాయం

కాసు బ్రహ్మానంద రెడ్డిగారి విజ్ఞప్తి

నర్సారావుపేట, సెప్టెంబరు 30 శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారిట్లు వ్రాస్తున్నారు.

గుంటూరు జిల్లాలో తుపానువల్ల కలిగిన నష్టం విపరీతం. ప్రాణనష్టంకూడ మిక్కుటంగా ఉంది. అనేక ఇండ్లు ముఖ్యంగా పేదల నివాసాలు కూలిపోయినవి. లెక్కలేనంత ఆస్తినష్టం సంభవించింది. ఈ పరిస్థితుల్లో బాధితులకు ప్రభుత్వము మాత్రమే పూర్తిసహాయం యివ్వలేదు, ప్రజలుకూడ తోడ్పడవలసి యున్నది. కాబట్టి ప్రజలు దయాపూర్వకంగా తమ శక్తికొలది, గుంటూరు జిల్లా కలెక్టరుకు గాని, ఒంగోలు సబ్ కలెక్టరుకు గాని విరాళాలు పంపవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను.

పరారీ అయిన కమ్యూనిస్టు మృతశరీరం

మచిలీపట్టణము, అక్టోబరు 1 వెలువోలు కమ్యూనిస్టుదాడి కేసులో దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న మందవ వెంకటేశ్వరరావు మృతశరీరం ఈ వేళ ఇక్కడికి తీసుకువచ్చారు. ఇతడు మెండ్వ గ్రామ నివాసి. ఈ వేళ ఇక్కడి ఆస్పత్రిలో శవపరీక్ష జరిపారు. గ్రామ సేవాదళం ఇతన్ని పట్టుకుని పెద్ద ముత్తేవి పోలీసుస్టేషనులో అప్పజెప్పారని తెలుస్తున్నది. ఆ తరవాత కొంతసేపటికి వెంకటేశ్వరరావు మరణించాడట అతని మరణం కొన్ని అనుమానాలకు కారణంగా ఉన్నది. చనిపోయిన వ్యక్తి బంధువులు జిల్లా అధికారులను సందర్శించారు. పామర్రు సర్కిలు ఇన్‌స్పెక్టరు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారని తెలుస్తున్నది.

విగ్రహమును భిన్నంచేసినందుకు అర్చకుని బర్తరఫ్

తిరుపతి, సెప్టెంబరు 30 చిత్తూరు వరదరాజస్వామివారి ఆలయములో మూలవిగ్రహముయొక్క ముక్కును పూజచేసే పాత్రముతో జాగ్రత్త భిన్నంచేసినారనే, నేరముక్రింద పి రామకృష్ణ భట్టాచారిగారు ఒక అర్చకుని, హిందుమత ధర్మాదాయబోర్డు అధ్యక్షులున్ను 2 వ కమిషనరును విచారించి పదవినుండి డిస్మిస్ చేసినట్లు వార్తవచ్చింది. (స్వ వి)

తిరుపతి దేవస్థానం కమిటీ సమావేశం

తిరుపతి, సెప్టెంబరు 30. తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ సమావేశం అధ్యక్షులు కే వెంకటస్వామి నాయుడుగారి అధ్యక్షతన మొన్న జరిగినది.

ప్రస్తుతం నడచిపోయ్యే యాత్రీకులు, మోటారు రోడ్డును అనేక స్థలములలో నడచిపోవుటకు వాడుతున్నారు గనుక, ఆ ప్రాంతాలలో విద్యుద్దీపములు వేయుటకుగాను రూ 3622/- మంజూరు చేసిరి

తిరుపతి శ్రీ వెంటకేశ్వర కళాశాల ప్రిన్సిపాల్ కే రామిరెడ్డిగారి పదవి కాలమును 31-12-49 వరకు. పొడిగించిరి.

చంద్రమౌళిగారి రాక

మద్రాసు ప్రభుత్వ స్థానిక పరిపాలన శాఖమంత్రి శ్రీ కే. చంద్రమౌళిగారు మొన్న సాయంకాలం తిరుమలకు వచ్చారు. ఆనాడు శ్రీ వెంకటేశ్వర స్వామివారి గరుడ వుత్సవమును దర్శించి, నిన్నకూడ అక్కడనే యుండి నేటి వుదయం మద్రాసు వెళ్లారు

చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం

1 వ పేజీ తరువాయి

వేశారు. సైనికుల కవాతులో నూతన చైనా జాతీయగీతాన్ని పాడారు. ఆపైన వైమానిక వందనాలు యేర్పాటుచేశారు. భీరటిపడిన తరవాత ప్రజలు కాగితాలతో తయారుచేసిన యెర్రజాండాలు పుచ్చుకొని బాణాసంచాలతో పెద్ద వూరేగింపు చేశారు. 'మావ్ ట్సేటుంగ్ వర్ధిల్లుగాక,' 'చైనా రిపబ్లిక్ వర్ధిల్లు గాక' అని జయజయారావాలు చేశారు.

అంతర్జాతీయ శాంతిదినం, ప్రజారాజకీయ మహాసభ స్మాతకోత్సవం, నూత్న ప్రభుత్వస్థాపన సందర్భంగా ఈ మూడు రోజులూ ఉత్సవ దినాలుగానూ సెలవు దినాలుగానూ ప్రకటించారు. బ్యాంకులూ తపాలాఆఫీసులన్నీ మూసివేశారు.

స్వర్ణ నక్షత్ర ఖచితమైన నవ్య చైనా కేతనాలు వీధుల పొడుగునా తోరణాలుగా యెగురుచేశారు. రేపటిదినం ప్రజాప్రదర్శనాలూ వ్యాయామ ప్రదర్శనాలూ యేర్పాటు చేస్తున్నారు.

వ్యాపార సంస్థలన్నిటినీతిరిగి మంగళవారం తెరుస్తారు

అఖిల భారత సోషలిస్టు రిపబ్లికన్‌పార్టీ అధ్యక్షులూ, పశ్చిమబెంగాలు శాసన సభ్యులూ అయిన శరత్ చంద్రబోసుగారు మావిట్సేటుంగ్‌కు ఈదిగువ శుభసందేశాన్ని అందజేశారు

చియాంగ్ కైషేక్ పతనమై పోగల డనీ, చైనా నాయకత్వాన్ని మీరు వహించగలరనీ, నేనేనాడో, 1945 సెప్టెంబర్‌లోనే జోస్యం చెప్పాను తమరు చైనా భారతదేశాలుకూడ సామ్రాజ్య బాంధవ్యాలను బలపరచి, పశ్చిమ సామ్రాజ్యవాదుల చర్యలకు ప్రతిఘటనగా ఆసియా సామ్రాజ్యకూటమి యేర్పడుటకు పునాదులు వేయగలరని ఆశించుచున్నాను. విదేశీయ దాసత్వములనుండి ఆసియా రాజ్యములను విముక్తము చేయుటకు తమరు కారణభూతులు కావలెను

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ సందేశం

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘంవారు నూత్న చైనాప్రభుత్వ స్థాపన సందర్భాన్ని పురస్కరించుకుని ఒక అభినందన సందేశాన్ని అందచేశారు. ఈ సందేశాన్ని ఈవేళ తమ పార్టీ పత్రికలో ప్రకటించారు.

నెహ్రూ విశ్వాసం

(1-వ పేజీ తరువాయి)

ప్రశ్నకు సమాధానంగా నెహ్రూ 'ఈ విషయం ఇప్పుడప్పుడే ఆలోచించదగ్గది కాదు' అన్నారు.

'భారతదేశం స్వతంత్రమైన విదేశాంగ విధానాన్ని అనుసరించి నున్నదనటం మాత్రం సత్యం. ప్రస్తుతంలో, బయటి నుంచి కమ్యూనిస్టు ప్రమాదం తటస్థించగలదనే భయం భారతదేశానికి లేదు.' అన్నారు.

చైనాలో యేర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తించటానికి భారత ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించబడిన వార్తను ఖండించుతూ నెహ్రూ 'ఈ విషయమై ఇంకా యేవిధమైన తుది నిర్ణయమూ జరుగలేదు, ఇంకా ఆలోచించుతున్నాం' అన్నారు.

అమెరికా భారత దేశముల సంబంధాలను గూర్చి నెహ్రూ ఇలా అన్నారు, 'ఈ నాడు ప్రపంచంలోని యే దేశమూ యేకాకిగా వుండలేదు. భారత దేశానికి అలా వుండాలనే అభిలాష కూడా లేదు అమెరికా ప్రపంచ రాజకీయాలలో యిప్పుడు చాలా ప్రధానమైన పాత్రను నిర్వహించుచున్నది అమెరికా భారత దేశముల మధ్య అతి సన్నిహితమైన సంబంధాలుండాలన్న విషయం స్పష్టం' అన్నారు

అణుశక్తి కంట్రోలు

ఇండియా ప్రతిపాదనకు అమెరికా అసమ్మతి

న్యూయార్కు, అక్టోబరు 1 అణుశక్తి కంట్రోలుపై వచ్చిన వివాదను పరిష్కరించే భారం అంతర్జాతీయ లా కమిషనుకు అప్పగించవలెనని చెబుతూ భారతదేశ ప్రతినిధి సర్ బెనగల్ రామారావుగారు ఇటీవల చేసిన ప్రతిపాదనను అమెరికా బలపరచదని, న్యూయార్కు టైమ్సు ఈ వేళ ప్రకటించింది అమెరికా ప్రతినిధులు భారతీయ రాయబారవర్గంతో చర్చలు జరిపి ఈ ప్రతిపాదన ఆచరణ సాధ్యంకాదనే నిర్ణయానికి వచ్చిందట. ఈ ప్రతిపాదనపై తూర్పు యూరోపియ దేశాలతో తాము ఇంకా సంప్రతింపులు జరపలేదనీ, ఈ ప్రతిపాదన ఆచరణ సాధ్యంకాదని చాలామంది గనుక అభిప్రాయ పడినట్లయితే, తాము ఈ విషయమును జనరల్ అసెంబ్లీలో మళ్లీ ఎత్తమనీ, కొంతమంది అయినా సుముఖంగా ఉన్నట్లు తెలిస్తేనే ప్రతిపాదనను తీర్మాన రూపకంగా రచించి అసెంబ్లీలో ప్రవేశపెట్టవం అవుతుందనీ, భారతీయ ప్రతినిధి ఒకడు సైన్సు ప్రతినిధితో చెప్పెనట

రాగల సర్వప్రతినిధి సమావేశం

ఎడింబరోలో జరగాలని సూచన

లేక్ సక్సెస్, అక్టోబరు 2 పై సంవత్సరపు ఐక్యరాజ్య సర్వప్రతినిధి సమావేశం లేక్ సక్సెసులో జరగని పక్షంలో ఎడింబరోలో జరపాలని తాను కోరనున్నట్టు బ్రిటను ప్రతినిధి హెక్టర్ మక్నీలు అన్నారు.

ఐక్యరాజ్య ప్రతినిధులకు, సెక్రటేరియటుకూ తగిన ఏర్పాటులు ఎడింబరోలో చేయడం సాధ్యమేనని బ్రిటిషు విదేశ కేంద్ర సమావేశ శాఖవారన్నారు.

పై సమావేశం కూడా లేక్ సక్సెసులోనే జరిగితేనే విజయవంతంగానూ, ఖర్చు తక్కువగానూ ఉంటుందని బ్రిటిషు ప్రభుత్వంవారి అభిప్రాయం కాని ఇతరదేశాల ప్రతినిధివర్గాల వారు స్థలం మార్పు కోరవచ్చు.

ఫ్రెంచివారు పారిస్ నూచిస్తున్నారు. క్యూబావారు, పై సమావేశం హవానాలో జరిగేపక్షంలో 20 లక్షల డాలర్లు ఖర్చు చేస్తామని అనధికారంగా అన్నారు.

(గ్లోబ్)

ఐక్యరాజ్యసమితిలో ఇటలీ సభ్యత్వం

రష్యా అభ్యంతరం మీద ఇటలీ విదేశాంగ మంత్రి ఖండన

లేక్ సక్సెస్, అక్టోబర్ 1 ఐక్యరాజ్య సమితిలో ఇటలీ సభ్యత్వం కూడదని రష్యా చెబుతున్న అభ్యంతరాన్ని ఖండించుతూ ఇటలీ విదేశాంగ మంత్రి కౌంట్ కార్లోస్ఫోర్జా ఐక్యరాజ్య సమితి రాజకీయ మహాసభలో ఇలా ప్రకటించారు

'మాకు సంబంధించని నిబంధనలు ఎత్తి చూపుతూ ఇలా మా సభ్యత్వాన్ని ప్రతిఘటించటానికి రష్యాకు యేవిధమైన అధికారమూ లేదు.

లిబియా కు స్వాతంత్ర్యం

(1-వ పేజీ తరువాయి)

లో చేర్చవలెనని ఆయన అభిప్రాయ పడ్డారు

సోమాలీ లాండు విషయమై చెబుతూ పాకిస్థాన్‌కు ఏక దేశ ధర్మ కర్తృత్వపు విధానం ఇష్టం లేదనీ, కాని ప్రజలలో అధిక సంఖ్యాకులు ఇటాలియన్ ధర్మకర్తృత్వానికి అభ్యంతరం చెప్పక పోతే తాను ఈ ప్రతిపాదనను సానుభూతితో ఆలోచిస్తానని ఆయన చెప్పారు.

లిబియాకు స్వాతంత్ర్య మిచ్చివేసి, ట్రిపోలిటానియా సైరినాయ్‌కా, ఫెజ్జాన్‌లలో వేరేవేరే ప్రభుత్వాలను నెలకొల్పాలని, సోమాలీ లాండు ఇటలీ ధర్మకర్తృత్వం క్రిందనే వుండాలనీ, ఎరిట్రియా విషయమై ఇటలీ ఎథియోపియాలు కలిసి చర్చించి కోవాలని ఫ్రెంచి ప్రతినిధి తన దేశపు అభిప్రాయాన్ని వెల్లడించారు.

రైల్వేకార్మికులకు మైసూరు ప్రభుత్వ పారితోషికం

మైసూరు, అక్టోబరు. 1 మైసూరు ప్రభుత్వం రైల్వే కార్మికులకు కొంత సౌకర్యతగ్గులలో పారితోషిక వేతనాలు ఇవ్వడానికి నిశ్చయించిందట్టని తెలుస్తున్నది.

1948 జూలై 1 వ తేదీకి ఉన్న జీతాలనుబట్టి ఈ పారితోషికాలిస్తారట. దీనివల్ల మైసూరు ప్రభుత్వానికి అదనంగా మూడులక్షలు ఖర్చుఅవుతుంది. రైల్వే కార్మికులు చాలా కాలాన్నించి బోనసు కావాలని అడుగుతున్నారు అందుచేతనే మైసూరు ప్రభుత్వం ఈ నిర్ణయానికివచ్చిందని తెలుస్తున్నది.

ఆయిల్ మిల్లు, ఫ్యాక్టరీల సొంత దారులకు ఒక అవకాశము

చాకలిపేట రైల్వేస్టేషనుకు పెన్సిల్ ఫ్యాక్టరీకి సమీపమున ఆయిల్ మిల్లు, ఎలెక్ట్రికు వసతులుగల 6 గ్రౌండ్లలో గల కట్టడము, మిషీన్లు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి ఫ్యాక్టరీలకు వసతులుగల స్థలము.

వివరములకు

ఆల్-ఇండియా ప్రింటింగ్ వర్క్సు, 65, తంబు శెట్టి వీధి, జి. టి మదరాసు 1. ఫోన్ 3422

ప్రకటన

సత్తెనపల్లి తాలూకా అచ్చమ్మపేట

శాపురస్తుడు దీకొండ పెంటయ్య కుమారుడు పెదకాశయ్య తెలియజేయునదేమనగా

సత్తెనపల్లి తాలూకా వేల్పూరు శాపురస్తుడు దికొండ ముత్యాలు కుమారుడు కోటయ్య ప్రథమకుమారుడు పిచ్చివాడుగా వున్నందున వివాహాదికార్యములు అయివుండలేదు అతనిపోషణకు అప్పచేయవలసిన అవసరములేదు. అతనివల్ల చేయబడిన రుణములు అన్యాక్రాంతములు చెల్లతగినవికావు అతనికి నేను సన్నిహితవారసునైయున్నాను.

దీకొండ పెదకాశయ్య.

ప్రకటన

శ్రీ రాజా దామెర వెంకటరామారావు బహద్దరు జమీందారు ఆఫ్ జగ్గంపేట బి-యెస్టేటు వారితాలూకు తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురంతాలూకా కాత్రావులపల్లి యర్రంపాలెం వగైరా గ్రామములలోని యీ దిగువ వుదహరించిన జమీందారి జిరాయితీ భూములు పబ్లికు వేలము లో 15-10-1949-వ తేదీ మధ్యాహ్నం 11 గంటలలగాయతు కాత్రావులపల్లి గ్రామములో అమ్మబడును కాబట్టి సదరు భూములు కొనదలచినవారు వచ్చి వేలం పాడుకోవలెను. ఇందును గురించిన తపసీళ్లు కాత్రావులపల్లి యెస్టేటు ఆఫీసులో తెలుసుకోవచ్చును. షెడ్యూలు భూములున్ను యింకా యితర చిల్లర ప్రతులు తపసీళ్లున్ను లిస్టు ఆఫీసు నుండి తెలుసుకోవచ్చును.

షెడ్యూలు

1. కాత్రావులపల్లిగ్రామం తాలూకు జమీందారీ జిరాయితీపల్లం, నివాసంఫోడ్జి అనే పేరుగల పల్లం సుమారు యు 64—0
2. కాత్రావులపల్లి యర్రంపాలెం గ్రామములు తాలూకు శ్రీ రాజా దొరవారి తోట అనే పేరుగల మామిడితోటలు, గరువులు బీళ్లు సుమారు యు 130—0
3. బూరుగూడి గ్రామంలోని పెదశాడి దొడ్డి, చినశాడిదొడ్డి గర్వలు, మామిడి తోట సుమారు యు 60—0 మెరకభూమి.
4. మర్రిపాక గ్రామంలోని మెర్కపోళ్లు పల్లం రంగరాజు పేర్యు పంపు వగైరాలు సుమారు మొత్తం యు 35—0.
5. మామిడాడగ్రామం తాలూకు శేరీబీమ్ సుమారు యు 30—0

Dewan, Jaggampeta Estates, Katravulapalli, Peddapur Taluk.

కావలెను

మద్రాసు శెక్రటేరియట్‌లో ఒక గాడ్రెజ్ ఫోర్‌మెన్ శాశ్వతోద్యోగమునకు 10-10-49 వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి. మామూలు అలవెన్సులతో జీతము రు 50-8-80 స్కేలులో యివ్వబడును. లోగడ అనుభవంవున్నవారే దరఖాస్తుపెట్టుకొనవలెను. గవర్నమెంటు ఉద్యోగంలో వున్నవారుగూడా దరఖాస్తు పెట్టుకొనవచ్చును. దరఖాస్తులు గవర్నమెంటు అసిస్టెంట్ శెక్రటరీ, పబ్లిక్ డిపార్టుమెంటు, ఫోర్టుసెంట్ జార్జి, మద్రాసుకు పంపవలెను.

కావలెను

మద్రాసు లెజిస్లేచరులో తెలుగు ఉపన్యాసములు రిపోర్టుచేయుటకు ఒక రిపోర్టరు కావలెను. అర్హతలు తెలుగు షార్టుహాండ్‌లో హైయర్ గ్రేడు, తెలుగు టైపురైటింగులో లోయర్ గ్రేడు (మద్రాసు గవర్నమెంటు టెక్నికల్ యెగ్జామినేషన్సు) ప్యాసు కావలెను.

పై ఉద్యోగానికి అభ్యర్థి, మద్రాసు మినిస్టీరియల్ సర్వీసుమాన్యుల ప్రకారము కనీసపు సాధారణ విద్యార్హత కలిగివుండవలెను ఎమర్జెన్సీ ప్రాబిజన్సుక్రింద ఈ ఉద్యోగము శాశ్వతికము ఐనను, కొద్ది కాలంలో ఖాయముచేయబడవచ్చును జీతం స్కేలు రు 120-5-150-10-250 లు. డైరెక్టరిక్రూటుమెంటుకు వయోపరిమితి 25 సం॥ లు. దరఖాస్తులు 20-10-1949 లోగా శెక్రటరీ, మద్రాసు లెజిస్లేచర్, ఫోర్టు సెంట్ జార్జికి చేరవలెను.

విజయ సింధూరము

రసాయనము

స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.

తులము రు 4-0-0

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ హెడ్డాఫీసు-పలూరు

అంతా సరిగా జవాబు పంపు ప్రతి పోటీదారుకు మొదటి బహుమతితోపాటు రు 100/- అదనముగా యివ్వబడును

గవర్నమెంటు రిజిస్టర్డు 2097
అంత సరైన జవాబుకు రు 6000/-
ఎక్కువ ఎంట్రీలకు రు 3000/-
ముగింపు తేది: 15-10-1949
ఫలితములు: 27-10-1949

రు 9,000 గ్యారంటి

54

	18	

- వీటిలో అంకెలు వాడి, అడ్డము, నిలువున, పైమూల, ఎటు కూడినా మొత్తము 54 వచ్చునట్లు చేయవలెను కరెక్టు సొల్యూషను మద్రాసు, ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో డిపాజిటుచేయబడినది.

ప్రవేశరుసుము సింగిల్ ఎంట్రీ 0-8-0 12 ఎంట్రీలకు 5/-

రూల్సు సాదా కాగితంమీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును మీ పేరు, అడ్రెసు విడి అక్షరములలో ఇంగ్లీషులో వ్రాయవలెను అన్ని విషయములలో మేనేజరు తీర్పుకాయము. న్యాయబద్ధమైనది. కాంపిటీషనుగురించి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు ఫలితములకు నాలుగు అణాలు పంపుము.

కాంపిటేషన్ నెం. L

స్పోర్ట్సు పూల్సు (ఎ. పి)

11, మెక్‌లీన్ స్ట్రీట్, మదరాసు 1.



"హామంశో బోరాడు" గుర్తుగలదే అసలైన వుడ్‌వర్డ్సు గ్రైప్‌వాటర్. కాబట్టి కడు జాగ్రత్తగా కొనండి. తప్పక ఉపయోగపడును.
I-WW112-117 TEL W WOODWARD LTD LONDON, ENGLAND

DAYS ONLY – ONE WRIST WATCH FREE



Same price for any design.
Each Gtd 5 Years.
5 Jewels Chrome 32/ Rolled gold 38/-
7 Jewels Chrome 36/ Rolled gold 44/-
15 Jewels Chrome 92/- Rolled gold 70/-
LADIES WRIST WATCH--
in any of above design 3/- extra
ALARM TIME PIECE 5/ Dual 15/ Superior 16/ Repeater 22/-
FREE-One Special quality Wrist Watch on order for any two Watches at a time Postage extra
PIONEER WATCH CO
Post Box No 11428 CALCUTTA 6

ప్రకటన

విశాఖపట్నం జిల్లా జడ్జికోర్టులో
O. S. 18-46 E. P. 9-48
O. S. 19-46 E. P. 10-48
O. S. 20-46 E. P. 11-48

డిక్రీహోల్డరు.-విశాఖపట్నం జిల్లా కలెక్టరుగారు.

ప్రతివాది.-పేర్ల అన్నపూర్ణమ్మ

వేలం యిస్తియారు దాఖలా ప్రతి

జాతితాలూకా విజయనగర పంచాయితీ పరిధిలోవున్న T. S. No. 9657 నెంబరు వార్డులో జోరు నెం 99 రు కల రామకృష్ణలింగచిదానంద అను కాఫీహోటలువుండేదు 100 అం అడ్డెవచ్చుచున్న మేడ యిల్లుతు 90,000-0-0 అం సర్కారుపాట విధిస్తూ 28-10-49 శేదీని బగలు 11 గంటలు లగాయతు సాయంత్రం 5 గంటలు వరకు వేలం కాబడును వలయువారు ఆనాటికి వచ్చి పాడుకోవలెనని యిందుమూలంగా ప్రకటన చేయడమయినది.

M. R. R. మాధవరావువాయుడు,
గవర్నమెంటు ప్లీడరు.
విశాఖపట్నం, 26-9-49.

టెండరు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు

ఎగ్జామినేషన్ కవర్లు, సీరాప్యాకెట్లు పట్లయిచేయటానికి సీలుచేసిన టెండర్లు 1949-వ సం॥ అక్టోబరు 24-వ తేదీ సోమవారము మధ్యాహ్నము 12 గంటలవరకు రిజిస్ట్రారుగారిచే తీసుకోబడును. రిజిస్ట్రారుకు వ్రాసి టెండరు ఫారములు కాపీలు మొదలైనవి పొందవచ్చును.

టెండరు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు.

డ్రైందుమూలమున తెలియపరచున

దేమనగా, 1951 జనిక్ ఎగ్జామినేషన్ తాలూకు తెలుగు, ఉర్దూ ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షా గ్రంథములు ముద్రించుటకు సీలుచేసిన టెండర్లు వాల్తేరు ఆంధ్ర యూనివర్సిటీ, రిజిస్ట్రారుగారిచే, 1949-వ సం॥ అక్టోబరు 24-వ తేది సోమవారము మధ్యాహ్నము 12 గంటలవరకు తీసుకోబడును రిజిస్ట్రారుకు వ్రాసి మిగతా వివరాలు తెలుసుకోవచ్చును.

మద్రాసు రాష్ట్రమును రెండుగా విభజించవలెను

శ్రీ అనంతశయనంగారి సూచన

మదరాసు, సెప్టెంబరు 29 రాజ్యసౌకర్యముకొరకు, పరిపాలనా సౌష్ఠవమునకు మదరాసు రాష్ట్రమును కువ్వం నదిని సరిహద్దుచేసి ఉత్తర మదరాసు రాష్ట్రము దక్షిణ మదరాసు రాష్ట్రములుగ విభజించవలెనని రాజ్యాంగపరిషద్వ్యక్తులు శ్రీమాన్ మాదభూషి అనంతశయనం అయ్యంగార్ ఇచ్చాళ్ళ సాయంత్రము జార్జి టవున్‌లోని మెమోరియల్ హాలులో ఆంధ్ర పరిషద్సంఘము యూజమాన్యమున జరిగిన సభలో ఒకప్రకటనచేసిరి.

ఈసూచన కనుగుణ్యముగా రాజ్యాంగ పరిషత్తుకు సవరణ నోటీసు ఇచ్చెదమని కూడ శ్రీ అనంతశయనంగారు తెలిపిరి.

శ్రీ ఆర్. వెంకట రెడ్డి యం. యల్. ఎం భట్టిప్రోలు సోమసుందరం గారు, చిత్తూరుజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. సి. వెంకటరాజు, సామివెంకటాచలం చెట్టి, గండవరపు హనుమారెడ్డి, కేణు గోపాలరెడ్డి, జలగం సుబ్రహ్మణ్యం నాయుడు, పార్థసారథి, బి. యస్. శర్మ గార్లు చెన్నపురిపై ఆంధ్రుల హక్కులనుగురించి మాట్లాడిరి.

శ్రీ అనంతశయనంగారు మాట్లాడుచు ఇంకనూ ఇట్లు చెప్పిరి. పరిపాలన ఏకభాషలో జరిగితేనే గాని సౌకర్యముగా వుండదు. ప్రస్తుతము ఇంగ్లీషును భాషయను ముగా పెట్టుకొని పరిపాలన సాగించుచున్నాము. రాజ్యాంగ పరిషత్ వారు జాతీయ భాష గురించి నిర్ణయించిన తరువాత భాషాప్రయుక్తంగా రాష్ట్రములను విభజించుట మరింత అవసరము అవుతుంది. వయోజన ఓటింగు క్రింద ప్రస్తుతపు మదరాసు రాష్ట్రమునకు పుమూరు 5 మందల సభ్యులు వుండెదరు. ఇప్పుడు 215 మంది సభ్యులు గల శాసన సభ్యులకొరకు కోట కొరకు లాగుతూ కార్యనిర్వహణకు తగినట్లుగాలేదు. సౌష్ఠవమైన పరిపాలన ఏర్పడవలెనన్నను, ప్రజా రాజ్యము అక్షరతః జరుగవలెనన్నను, పరిపాలన స్వభాషలో జరుగవలసి యున్నది. తత్కారణముగా రాష్ట్ర విభజన జరుగవలెనుట నిర్వివాదాంశము ఎంత శాంతంగా, సుహృద్భావముతో విడిపోతే అంత మంచిది. తమిళ నాడులో ఆంధ్రులు వున్నారు ఆంధ్రదేశములో తమిళులూ వున్నారు. నిజానికి ప్రస్తుతపు మదరాసు ప్రధాని తమిళనాడులో వుంటున్న ఆంధ్రులు. విభజనవల్ల తలముడిగే ప్రమాదం ఏమీవుండదు. తీర్చలేని మైనారిటీ సమస్య వుత్పన్నమవదు. మదరాసు తమిళ, ఆంధ్రులకు సమిష్టి ముఖ్యపట్టణముగ వుండవచ్చునని నా బలమే. పట్టణము చరిత్రనుబట్టి మాచినా, న్యాయరీత్యాగూడ పూర్తిగా ఆంధ్రులది అయిననూ వారు పట్టణమునంతనూ కోరుటలేదు. మదరాసు రాష్ట్రమును సవ్వంగ సరిహద్దుచేసి వుత్తర మదరాసు, దక్షిణ మదరాసు రాష్ట్రములుగా విభజించిన పరిపాలనకు సౌకర్యముగా వుంటుంది. సరిహద్దులు ఇదమిద్ధమని తేలలేదు. కాబట్టి దక్షిణాది మిత్రులు ఈ సూచనను పరిశీలించెదరని విశ్వసించుచున్నాను. ఈ సూచన మదరాసును ప్రత్యేక రాష్ట్రముగా చేయవలెనని థార్ కమిషన్ నిర్ణయమునకుగాని ఆంధ్రులు మదరాసును పూర్తిగ కోరకపోవుట వలన మదరాసుపై పాక్కులు వదులుకొనవలెనను సాయిక్షత్రయని పేదికకు గాని వ్యతిరేకముకాదు. ఆంధ్రులు మదరాసుపై హక్కులు వదులుకోవాలనుట తప్పు నిర్ణయమని ప్రత్యక్షముగా కనిపించుచున్నది. మదరాసు తమిళనాడుకు, ఆంధ్రదేశమునకు కూడ కేంద్రస్థానము కాదు రెండింటికిని కొంతగా లోపంటుంది ఈ పట్టణము పూర్తిగా ఏ ఒక్కరిది కాదు. ఇది ద్విభాషాప్రాంతము. అయితేనే ఇటీవల కొన్ని తమిళ గ్రామములను నగరమునకు చేర్చినందున తమిళుల అధిక సంఖ్యాకులుగా వుండవచ్చును రెండు రాష్ట్రములు ముఖ్యపట్టణములు నగరములో నేవుంటుంటే పరిష్కారమార్గము. నగరములో విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా మొదలగునవి జాయింటుబోర్డుల ద్వారా నిర్వహించు కొనవచ్చును! ఇదేమీ కొత్త ప్రతిపాదనగాదు. ఈసూచన మొట్టమొదట 1928 లోనే వచ్చింది మన అదృష్టవశాత్తు భారతప్రభుత్వ అధిపతిగా తమిళుడు, కాంగ్రెసు అధిపతిగా ఆంధ్రుడు వున్నారు. వీరి సహాయముతో నేమనగా కోరిక సిద్ధించాలి అక్టోబరు నెలాఖరులోగా రాజ్యాంగ షెడ్యూలులో ఉత్తర దక్షిణ మదరాసురాష్ట్రములు నమోదు కాగలవని ఆశించుచున్నాను. మదరాసు బాసులు ఎల్లవున్నా శాయలసీమవారు గాని పర్కారువారుగాని మదరాసును వదలజాలరు అని అన్నారు

శ్రీ ఆర్. వెంకటగడ్డిగారు మాట్లాడుచు ప్రజారాజ్యము సక్రమముగా జరుగవలెనంటే రాష్ట్రవిభజన జరిగితీరవలెను. ప్రకాశంప్రభుత్వ పతనమునకు కూడ ఆంధ్రతమిళవాదమే కారణమనిరి

శ్రీ భట్టిప్రోలు సోమసుందరంగారు మదరాసునగరం పూర్తిగ ఆంధ్రులదే నని చారిత్రికరుజువులు ఇచ్చుచు మాట్లాడిరి. ఆంధ్రరాష్ట్రము మనలో విభేదములు కల్ల ఏర్పడుటలేదని చిత్తూరుజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. సి. వెంకటరాజుగారు అన్నారు.

శ్రీ సామి వెంకటాచలంగారు మాట్లాడుచు ఏ రంగములో చూచినా ఆంధ్రుల ప్రతిభ, పాటు నగరంలో కనిపిస్తుంది సినిమారంగంలో చూచండి మన తారలు లేనప్పుడు అరవచిత్రములు ఎంతో అపభ్రంశంగా వుండేవి. తమిళనాడు సరిహద్దు సంఘము ఈ సమస్యమీద కార్పరేషను ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయింది. మదరాసు తెలుగుపట్నం అనటానికి ఇదే ఋజువు అని అన్నారు.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు అభినందనలతో సభ ముగిసింది.

తుపానువల్ల కడప జిల్లాలో వాటిల్లిన నష్టం

నీలం సంజీవరెడ్డిగారి ప్రకటన

చెన్నపట్నం, సెప్టెంబరు 30 "బళ్లారి, కడప, కర్నూలు మండలములకు ఒక్కొక్క మండలమునకు యాభైయ్యేసి కేలచొ॥న, కృష్ణా గుంటూరు మండలములకు ఒక్కొక్కలక్షచొ॥న వరద బాధితుల వినియోగార్థము ప్రభుత్వము వారు మంజూరు చేసినారు. అధికారులు, అనధికారులు కలసి చక్కని సహకారముతో పనిచేయుచున్నారు ఇదేవిధముగా ఉభయులూ కృషిచేసినచో దైవికముగా వచ్చిన ఆపదనుంచి త్వరలో ప్రజలు కోలుకొనవచ్చును" అని మద్రాసు ప్రభుత్వ మద్యనిషేధమంత్రి నీలం సంజీవరెడ్డిగారు కడపమండల పర్యటనానంతరం నేడు తిరిగి రాగానే ఆంధ్రపత్రిక ప్రతినిధి సందర్శించగా తెలిపిరి.

శ్రీ సంజీవరెడ్డిగారు ఇటుల తెలిపిరి:- "పెన్నా, కుందూనదుల తీరముల నున్న పొలములు జలముతో మునిగిపోయినవి. కొన్నిచోట్ల పది అడుగులవరకు భూమిపై జలము వచ్చినందున పాతర్లలోని ధాన్యము దెబ్బతిన్నది. పేదల పూరిండ్లు పూర్తిగా పడిపోయినవి. కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు తాలూకాలలో నేను సంచారముచేసి పరిస్థితిని తెలుసుకొంటిని. మిగతా తాలూకాల నుంచి ఇంకా వార్తలు పూర్తిగా రాలేదు. ముఖ్యముగా పాతర్లలోని ధాన్యము చెడిపోయినది. ఇళ్లుపోయిన వీదవారికి, తాటాకులు, వెదుళ్లు మున్నగు గృహనిర్మాణ సౌకర్యములు, కొంత ఆర్థిక సౌకర్యము గూడా ప్రభుత్వమువారు చేయుచున్నారు. కడప, కర్నూలు, కాల్వ, పిల్లకాల్వలు అనేకచోట్ల గండ్లు పడినవి. అనేకమంది పనివాండ్లు వాటిని మరమ్మతు చేయుచున్నారు. పగటిపూట వరదలు వచ్చినందున అంతగా జననష్టము కలుగలేదు. పశువులు కొందరు ప్రాణములు పోగొట్టుకొన్నట్లు నాకు ప్రజలు తెలిపినారు.

పదిరోజుల్లో కాల్వలగట్లు పూర్తిగా కట్టివేయబడును. నదీతీరములతప్ప మిగతా చోట్ల మెట్ట పైరస్థితి బాగున్నది. కాల్వలు బాగుపడినతోడనే పొలములకు నీరు సప్లయికాగలదు. కొన్నిచోట్ల చెర్వులు గూడా తెగిపోయినవి. వాటికి కట్టలు వేయుచున్నారు. కాలపరిస్థితి బాగున్నచో మంచిపంటయే రాగలదు.

ఇండ్లుపోయి, తలదాచుకొనుటకు నీడలేక అల్లాడుచున్న ప్రజలకు వేనకువేల మందికి అధికారులు అనధికారులు సమయానికి ఆదుకొని ప్రశంసనీయమైన సేవ చేయుచున్నారు. ప్రజలూ, అధికారులు పూనుకొని అట్లు పనిచేయకుండినచో పరిస్థితి వేరుగా ఉండెడిది అధికారులు, అనధికారులుగూడా ద్విగుణీకృతోత్సాహముతో దిక్కులేని పేదలకు ఔదార్యముతో, ఈ ఆపదలో తోడ్పడవలసిఉన్నది. ఒక ప్రభుత్వముపైననే ఆధారపడి ప్రయోజనములేదు. ప్రభుత్వము చేయగలది చేయుచున్నది. గుంటూరు, కృష్ణా మండలములనుండి కలెక్టర్లుపంపిన నివేదికలపై ప్రభుత్వంవారు వెంటనే మండలమునకు ఒకలక్ష చొ॥న ధనమును మంజూరుచేసినారు కర్నూలు, కడప బళ్లారి మండలములకు యాభయ్యేసి వేల చొ॥న ఇచ్చుచున్నారు. అధికారులు, అనధికారులు దాక్షిణ్యమును, ప్రదర్శించుటయేగాక, ఆపులకు సహాయపడుట విధ్యుక్తధర్మమై ఉన్నది. నష్టపడిన వారుగూడా ఈ కష్టములో అద్వితీయమైన సహనమును కాంతిని, ధైర్యమును ప్రదర్శించవలసి ఉన్నది.

హైకోర్టుకు బక్రీద్ శలవు

మద్రాసు సెప్టెంబరు 27: మదరాసు హైకోర్టుకు అక్టోబరు 4 నాక 8 వ తేదీ బక్రీదు శలవు అని ప్రకటించిరి

జిల్లాబోర్డు ఎన్నికలు

అనంతపురం జిల్లాలో ముగ్గురి ఆక్షేపణ

అనంతపురం, సెప్టెంబరు 30: అనంతపురం జిల్లాబోర్డు ఎన్నికలలో పోలింగు సక్రమంగా జరుగలేదను కారణాన తనకల్లు, మడకశిర, పెనుకొండ ఫిర్కాల ఫలితములను రద్దు చెయ్యవలెనని కోరుతూ ఆయా ఫిర్కాలలోని ప్రత్యర్థులు ఎన్నికదరఖాస్తులు దాఖలుచేశారని తెలుస్తున్నది.

ప. గో. జిల్లాలో 8 మంది ఆక్షేపణ

ఏలూరు, సెప్టెంబరు 30: పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు ఎన్నికల సందర్భంలో, చింతలపూడి తాలూకా రామవరపు కోటఫిర్కా ఏలూరు తాలూకా ఏలూరు ఫిర్కా, కొవ్వూరు తాలూకా గోపాలపురం ఫిర్కా నరసాపురం తాలూకా పాలకొల్లు ఫిర్కా భీమవరం తాలూకా శఖవాసరం ఫిర్కా తాడేపల్లి గూడెం తాలూకా పెంటపాడు ఫిర్కాల ఫలితాలను రద్దుచేసి తిరిగి ఎన్నికలు జరిపించ వలసిందని కోరుతూ ఆయా ఫిర్కాలలోని ప్రత్యర్థులు 8 మంది జిల్లా ఎన్నికల కమిషనరు, జిల్లాజడ్జి అగు సి. డి. తులసీరాంనాయుడు గారివద్ద దరఖాస్తులు దాఖలు చేశారు.

గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలు

నర్సారావుపేట తాలూకా ఫలితాలు

నర్సారావుపేట, సెప్టెంబరు 30: గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలలో యీ తాలూకానుండి యీ కింది అభ్యర్థులు గెలిచిరి.

నర్సారావుపేట ఫిర్కా న. వెంకటేశ్వర్లు (కాం) చిలకలూరిపేట ఫిర్కా కె. బుచ్చయ్య (కాం) నాదెండ్ల ఫిర్కా పూర్ణయ్య (స్వ) రొంపిచర్ల ఫిర్కా ఎం హనుమయ్య (కాం) ఈ ఫిర్కా డిస్ట్రిక్టు రిజర్వుస్థానానికి జి. రామయ్య (కాం) పోటీలేకుండా ఎన్నుకోబడినారు. మార్టూరు ఫిర్కా పోలింగు కారణాంతములవల్ల నిలుపుదల చెయ్యబడింది (స్వ ని.)

నగరి

ఈ పూర్తి కోఆపరేటివు ప్రొవిజన్ స్టోర్సుకు గత 25 తారీఖున తిరుపతి డిముంసిఫ్ కోర్టు ఆమిఁనా సీట్సు వేసెను. ప్రజలు రేషన్ లేక చాలా యిబ్బంది పడ్డారు. 26 న రేషన్ అధికారులు పోరోక్ రేషన్ పాపులో ధాన్యం పుచ్చుకోవలసిందని ప్రకటించారు,

స్థానిక కోఆపరేటివు మార్కెటింగ సొసైటీకి యీ యేడాది అధ్యక్షుడుగా పి. రామకృష్ణమ నాయుడు, కార్యదర్శిగ టి. సి వాసుదేవ మొదలి గార్లు ఎన్నిక అయిరి.

పెనుకొండలో కమ్యూనిస్టు అరెస్టు

పెనుకొండ, అక్టోబరు 1: పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఎం. మహానందయ్యగారు సి. బయపరెడ్డి అను కమ్యూనిస్టును బుక్కపట్నమున అరెస్టుచేసి యిక్కడి సబ్ జైలులో రిమాండునందుంచారు.

యిద్దరికి శిక్షలు

పెనుకొండ డివిజన్ జాయింటు మేజస్ట్రేటు పి కృష్ణమూర్తిగారు బుక్కపట్నం ఫిర్కాకు చందిన కె. నంజప్ప, ఎం, వెంకటరాముడు అను యిద్దరు కమ్యూనిస్టులు సి ఆర్. పి. సి. 110 వ సెక్షన్ కింద దోషులని నిర్ణయించి ఒక్కొక్కరికి 1 సం॥ కఠినశిక్ష విధించారు. (స్వ ని)

కమ్యూనిస్టుల అరెస్టు

చేటపాలెంలో

చేటపాలెం, సెప్టెంబరు 30: చీరాల పోలీసుసర్కిలు ఇన్‌స్పెక్టరు చేటపాలెం పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు చేటపాలెంలో 4 గురు కమ్యూనిస్టులను, పందిళ్లపల్లిలో యిద్దరు కమ్యూనిస్టులను అరెస్టుచేశారు వారిలోనుండి కొంతకమ్యూనిస్టు పారస్పరకమునుకూడా పట్టుకొన్నట్లు తెలుస్తున్నది

పచ్చల తాడిపర్రులో

పామర్రు, సెప్టెంబరు 30. పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరు వాకిరాజు సీతారామయ్యగారు నేడు పచ్చలతాడిపర్రు గ్రామంపై దాడిచేసి 4 గురు కమ్యూనిస్టులను అరెస్టుచేశారు.

కాంగ్రెసు కార్యకర్త అరెస్టు

మానుకోట, సెప్టెంబరు 30: కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యకర్త నొకనిని నేడు నెల్లిపడుగు సబ్‌ఇన్‌స్పెక్టరు అరెస్టుచేసెనని తెలియచ్చింది, ఈ తాలూకా పిండిపోలు గ్రామ కమ్యూనిస్టు తిరుపతయ్యను పోలీసులు అరెస్టుచేశారు. (స్వ ని)

GOVERNMENT OF INDIA
DISPOSALS

1949-వ సంవత్సరము అక్టోబరు నెలకు సేలము ప్రోగ్రాము ఇవ్వబడినది అన్యథా తెలియజేయబడిన తప్ప సేలములన్నియు ఉదయం 10 గంటలకు ప్రారంభమగును

సరళ నెంబరు	తేది	స్థలము	సరుకుల వివరము	పేరు
1	5-10 49 6-10-49	యు వి పార్కు బెంగుళూరు	మిగిలిపోయిన బండ్లు	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు.
2	7-10-49	ఆర్ ఏ ఎఫ్ స్టేట్ సెంటరింగ్	శాల్వేజి ఎయిర్‌క్రాఫ్టు	మెసర్సు ముర్రే అండు కో, మదరాసు.
3.	7-10-49 ఉ 9 గం	ఎఫ్. ఎ. ఎస్. డిపో బెంగుళూరు	శాల్వేజి ఎం అండ్ వి టాబ్ లెట్లు, ఇంజెక్షనైడ్ బల్బులు, ఆంటిమస్కిటో క్రీం. సోడియం ఆర్సెనైట్, వగైరా	మెసర్సు ముర్రే అండు కో, మదరాసు.
4.	8-10-49	శాల్వేజి సబ్‌డిపో, బెంగుళూరు	శాల్వేజి పనికిరాని డ్రిమ్ములు, ఎంటి భాగాలు వగైరా	మెసర్సు ముర్రే అండు కో, మదరాసు.
5.	10-10-49	ఆర్డినెన్సు డిపో అవడి	మిగిలిపోయిన కూకర్ ఆయిల్ కేనుకు, కాకి కుల్లాస్, దోమ మునుగులు, వంటపాత్రలు, మజరీ షర్టులు వగైరా	మెసర్సు గ్యాలీ అండ్ కో, మదరాసు.
6.	12-10-49 13-10-49	మెకానికల్ డిపో అవడి	మిగిలిపోయిన బండ్లు	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు.
7.	14-10-49	200 బి. ఓ. డి. అవడి.	మిగిలిపోయిన ఎంటి భాగాలు	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు
8.	17-10-49	స్టేషన్ సప్లయి డిపో, కోయంబత్తూరు	మిగిలిపోయిన గోనె సంచులు ప్యాకింగ్ సామానులు. గ్రీసు, రేడియో సెట్లు వగైరా	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు
9.	18-10-49	3. ఇ డి ఆర్ ఐ ఏ ఎఫ్ అవడి	మిగిలిపోయిన మడత కాంపు మంచాలు	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు
			శాల్వేజి ఎయిర్‌క్రాఫ్టు స్క్రాప్	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు
10	18-10 49 ఉ 11 గం	ఇ ఎస్ డి అవడి	మిగిలిపోయిన దోణులు నట్లు. వాషర్ ప్లేట్లు. పైరాయు వగైరా	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు.
11.	18-10-49 మ 3 గం	కొచ్చిన్ హార్బర్ వర్క్సు. కొచ్చిన్	మిగిలిపోయిన మెటాలిక్ వాల్వులు, టాయిలర్ ట్యూబులు, ఫెర్రోక్రోమేట్ లైనింగ్ వగైరా	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు,
12.	19-10-49	ఆర్ ఐ ఎఫ్ జేన్. కొచ్చిన్	మిగిలిపోయిన బోటు 'చింకారా' సిగ్నలింగ్ లాంతర్లు, బ్యాటరీ చార్జింగ్ సెట్లు ఎలెక్ట్రిక్ ఇంజక్షన్ మోటార్ వగైరా	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు
13.	19-10-49 మ 12 గం.	ఆసిస్టెంటు డైరెక్టర్ (క్లోతింగ్) కొచ్చిన్ స్టోర్సు	శాల్వేజి బూట్ బరకా, గోనె సంచులు, గోనె రాపర్లు, జనపదారు వగైరా.	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు.
14.	19-10-49 మ 3 గం.	డిపెన్సు స్టోరు యార్డు, కొచ్చిన్	మిగిలిపోయిన ఎం ఎస్ కరుగేషెడ్ షీట్లు	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు.
15	19-10-49	డి డి ఎస్ గోదాం. పరుత్తిపోరు, మౌంట్ రోడ్. మదరాసు.	మిగిలిపోయిన పెయింటు. లాబోరేటరీ పరికరాలు, కట్టుడు సుద్ద వగైరా ఎయిరో యిండియా భాగాలు.	మెసర్సు గ్యాలీ అండు కో మదరాసు.
16.	19-10-49	డిస్పోజల్సు బోరూం, యునైటెడ్ యిండియా లైఫ్ బిల్డింగ్, మద్రాసు	మిగిలిపోయిన టామీ షర్టులు బి. టి సిగరెట్లు, చిల్లుపాట్సు. కోలిన్, సి ఐ, లూబ్ బుష్ వగైరా	మెసర్సు గ్యాలీ అండు కో మదరాసు
17	22-10-49	నం 2 ట్రాన్సిట్ షెడ్. మద్రాసు హార్బరు	శాల్వేజి హూప్ బరకా గోనె సంచులు, గోనె రాపర్లు వగైరా	మెసర్సు గ్యాలీ అండు కో మదరాసు.
18	24-10-49	వల్లూరు పాల్ఘాట్ ప్యాక్టరీ. వల్లూరు (ఎన్నూరు వద్ద)	మిగిలిపోయిన 5 టన్నుల టూప్ బోటు.	మెసర్సు గ్యాలీ అండు కో మదరాసు.
19	24-10-49 మ 2 గం	పి ఓ ఎల్ కంటెయినర్ పార్కు (బర్మా షెల్ ఇంజాస్టలేషన్ వద్ద) తండియార్పేట	మిగిలిపోయిన ఐడెంటిఫికేషన్ క్లిప్పులు. టాగులు బ్రాస్ కాపులు వగైరా	మెసర్సు గ్యాలీ అండు కో. మదరాసు
20	24-10-49 25-10-49	యు వి పార్కు బెంగుళూరు	మిగిలిపోయిన బండ్లు. పోర్డు షెవ్రలెట్ మోటార్ సైకిల్సు	తదుపరి తెలుపబడును
21	27-10-49	ఆర్ ఏ డిపో అవడి	మిగిలిపోయిన బ్రెయిలర్లు పి ఇ రేంజి భాగాలు రెడ్యూసింగ్ టీస్. సాకెట్లు పర్నిచరు అయిటములు వగైరా	మెసర్సు గ్యాలీ అండ్ కో మదరాసు
22	28-10 49	స్టేషన్ సప్లయి డిపో, అవడి.	మిగిలిపోయిన ఆంటిమస్కిటో క్రీం, ఇంజెక్షనైడ్ బల్బులు, స్పాక్సు లెట్లు, ఫ్యాబ్రిక్ టాంకులు, సోడియం ఆర్సెనైట్ వగైరా.	మెసర్సు గ్యాలీ అండు కో మదరాసు
23	28-10-49	4 ఆర్ ఎస్ డి అవడి	మిగిలిపోయిన జాడీలు	మెసర్సు గ్యాలీ అండ్ కో మదరాసు

నోటు: 1 పైన తెలిపిన అమ్మకములు కారణము తెలుపకుండా రద్దు చేయబడవచ్చు
2. వేలమునకు రెండురోజులు ముందుగా స్టోరులను ఆయా చోట తనిఖీచేయగలవచ్చును
3 మిగతా వివరములు ఆయా వేలముదారులనుండి తెలిసికొనవచ్చును

ప్రకటించినది
రీజియనల్ కమిషనర్ ఆఫ్ డిస్పోజల్సు
యునైటెడ్ యిండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు.
AC/RCD 34

గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 1163.

బహుమతి - రు. 7,000.

(పూర్తిగా గ్యారంటీ చేయబడినది)

మొదటి బహుమతి, అంతా కరెక్టు అన్నవారికు రు 5000 గ్యారంటి
రెండవ బహుమతి, ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి రు 2000. గ్యారంటీ.
ముగింపు తేది 22-10-49. ఫలితములు 3-11-49.
ప్రవేశరుసుము ఎంట్రీకి రు 1

30

ఇచ్చటి గదులలో 6 మొదలు 9 వరకు అంకెలు బాది మొత్తము 30 వచ్చునట్లు పూర్తిచేయవలెను. కరెక్టు సొల్యూషను మద్రాసులోని కొచ్చిన్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్‌లో డిపాజిట్ చేయబడినది. సాదా కాగితముమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును మీ పూర్తి పేరు, అడ్రెసు, అంకెలు ఇంగ్లీషులో వ్రాయవలెను, మనియార్డరు రశీదులు లేదా ఇండియన్ పోస్టలు ఆర్డరులు మీ ఎంట్రీలతో జతపర్చవలెను అన్నివిషయములలోను మేనేజరు తీర్పు తుదియు న్యాయబద్ధమైనది.
మీ ఎంట్రీలు ఘనముగు దిగువ అడ్రసుకు పంపవలెను.

ఈ పోటీ గురించి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు వరైన సొల్యూషనుపై బహుమతుల జాబితాను నాలుగు ఆణాలు అదనముగా పంపవలెను.

కాంపిటిషన్ నెం. 6
MONTE CARLO (A. P.)
Bhagat Manzil, Sembudoss Street, MADRAS, 1.

శుభ్రమైన చలువ...
ఏదంటే ఓకే చలువే!
ఓకే బట్టల సబ్బు
OK
ఓకే 1519

ఆయిల్ ఇంజన్లు, విడిభాగాలు

కొత్త ఆయిల్ ఇంజన్లు 8 H.P. మాగ్నా, 5,10 HP. పెట్టర్స్, 30 H.P. లిస్టర్ 6/8 HP. శాండర్సన్ 12,16,20 HP. సేషల్ తదితర పేరొందిన రకాలు దొరకును.

విడి భాగాలు: కరెంట్రీ విక్టార్ మార్సు, శాండర్సు యింజన్లకు విడిభాగములు సప్లయి చేయబడును.

వివరములకు:

R. S. MEHTA & CO. LTD.,
Alli Chambers, Medows Street,
Fort, Bombay No. 1.

(వర్తకులకు, ప్రత్యేక ధరలు. సబ్ డీలర్లుగా వుండుటానికి పేరొందిన యింజనీరింగ్ ఫరములు కావలెను)

యెత్తుకు పైయెత్తు

మాయ మందులను అమ్ముచుండు వారి యెత్తుకు పైయెత్తు గుణమునకు పూచీయని బిల్లుపై వ్రాసి యిమ్మనడమే. గుణం చేయకుంటే డబ్బు తిర్గి పుచ్చుకొనడమే.

పిల్లల ఆరోగ్యానికి జి. డబ్ల్యు. డిపో వారి గ్రైప్ టానిక్ గుణానికి పూచీయిచ్చి వర్తకులమ్మెదరు. మీ గ్రామంలో లేకుంటే వెంటనే ఆర్డరు ఇప్పించండి వర్తకులచేత

వి. యస్. నారాయణ సన్స్ వారికి,
H. O. కాకినాడ.

బ్రాంచీలు: విజయవాడ, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి.

అద్దెకు కావలెను

మద్రాసులో ప్రధాన వ్యాపార స్థలమున, 15 నుండి 20 అడుగు వెడల్పు, 20 నుండి 30 అడుగుల పొడవు గల షాపు బిల్డింగు కావాలి. ఫర్నిచరు కొనటానికి సిద్ధంగా వున్నాము. బిల్డింగు వెంటనే స్వాధీనంచేయాలి. వివరాలకు దిగువ అడ్రసుకు వ్రాయండి.

కాలికోమిల్స్,
పో. బా. 12, అహమ్మదాబాద్.

బెంగాల్ వాటర్ ప్రూఫ్ వర్క్స్ (1940) లిమిటెడ్
కలకత్తా. బొంబాయి. నాగపూర్
హెడ్ ఆఫీసు:
23 రియేటర్ రోడు, కలకత్తా.

T.P. TARUMALAI NETTI NAY TONIC

మీ మనసుకు సంతోషము కలిగించే T.P. పసిమళ వక్కపొడి వాడండి. మంచి పేటెంటు వక్కలతోను, పరిమళద్రవ్యములతోను తయారు చేయబడినది.

100 కాని ప్యాకెట్టు 1-0-0 మాత్రము.

మరియు సువాసన తైలములు, పౌడాలు, బేజాసుసాల్, పల్లుపొడి, వగైరాలు మావద్ద తయారు చేయబడుచున్నవి పలుకుబడిగల ఏజంట్లు కావలయును.

T.P.M.CO., TIRUMALAI P.O.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St. Madras

"మహాత్ముని జయంతి జాతికి జీవనస్రవంతి"

రాష్ట్రపతి డా॥ పట్టాభిగారి ఉద్బోధ

బొంబాయి, సెప్టెంబరు 30: అక్టోబరు 2 తేదీని గాంధీమహాత్ముని జన్మదినోత్సవము జరుగనున్నది. గనుక ఆ సందర్భములో కాంగ్రెసు మహాసభాధ్యక్షులైన డా॥ పట్టాభి సీతారామయ్యగారు యీ క్రింది రీతిగా ఒక ప్రకటనచేసిరి.

భారతదేశములో మనము మహాత్ముల యొక్కయు పుణ్యపురుషుల యొక్కయు జన్మదినములను మాత్రమే పర్వదినములుగా పాటించుచున్నాము. వారు అస్తమించిన దినములను మనము స్మరించుటలేదు. సుమారొక పాతిక సంవత్సరములనుండియు గాంధి మహాత్ముని జన్మదినోత్సవమును జరుపుచున్నాము. ఆయన అస్తమించిన అనంతరము మనము జరిపెడి యీ జన్మదినోత్సవము రెండవది. గత సంవత్సరము జన్మదినోత్సవమును జరిపినపుడు గాంధీ స్మారకనిధికి ద్రవ్యమును వసూలుచేయవలెనని ప్రబోధించితిమి. ఈస్మారకనిధికి వసూలు చేయదలచిన మొత్తముచాలా పెద్దదిగానే యుండెను కాని రు 10 కోట్లు వసూలు అయినవి.

మనదేశము నిప్పుడు బాధించుచున్న ముఖ్యసమస్యలు 3 కలవు కాశ్మీర సమస్య పూర్తిగా ప్రభుత్వము నిర్వహింప వలసిన దైయున్నది కమ్యూనిస్టులగూర్చిసమస్యను ప్రజలున్నూ ప్రభుత్వమున్నూ కలసి పరిష్కరించవలసినదై యున్నది ప్రభుత్వమునకు ప్రజలతోడ్పడినచో తప్పక కమ్యూనిజమును అణచివేసి శాంతిభద్రతలను నెలకొల్ప సాధ్యముకాదు. కమ్యూనిజం అనేది ప్రభుత్వ సుస్థిరత్వమునకే ముప్పును తెచ్చును. కనుక కమ్యూనిస్టుల చర్యలను ప్రజలు గర్హించుటయేగాక కమ్యూనిస్టుల రహస్య చర్యలను గూర్చి ఆచూకీ పట్టియివ్వవలెను. ఆ విధముగా ప్రజలు తోడ్పడినయెడల నే కమ్యూనిజమును అణగద్రొక్కి శాంతిని నెలకొల్ప సాధ్యమగును. ఇక మూడవ ముఖ్యసమస్య ఏదనగా, ఆహార సమస్య; ఇది కేవలము ప్రజలు నిర్వహించవలసిన విషయమే ప్రభుత్వమువారు-దీని నుండిగాని భువి నుండిగాని ఆహారపదార్థములను పుట్టించజాలరు. గవర్నమెంటువారు ఆర్డినెన్సులను జారీచేయుటవల్ల పైరులు పెరుగజాలవు. ధాన్యము పండజాలదు. అధికాహారమును ఏ విధముగా ఉత్పత్తిచేయవలెననే విషయమునుగూర్చి చాలా దీర్ఘమైన గ్రంథరచనలు కలవు. యీ విషయమై చెప్పదగిన విషయములన్నియు చెప్పిన పిమ్మట, మహాత్ముడు మన దేశముయొక్క స్వయం సామర్థ్యమునకై ఉపదేశించిన ప్రధాన సూత్రములను మనము జ్ఞప్తియందుంచుకొనవలెను.

గాంధీజీవంటి మహాపురుషుని గూర్చి జ్ఞాపకము చేసికొనుట యనగా ఆయన ఒక పురుషాంతరమువరకు బోధించిన ధర్మసూత్రములను ఒకసారి మననము చేయుట యగును. ఆ గాంధిమహాత్ముడు బోధించిన ధర్మ సూత్రము కొరకే ఆయన జీవించెను. ఈ ధర్మ ప్రతిష్ఠాపనకే తప్ప మరెందుకును ఆయన జీవించలేదు. ఈ ధర్మసూత్రములు యీనాడు ఆబాల గోపాలము తెలిసినవే, కాని వాటిని ప్రచారముచేయుట ఒక్క రోజులో జరిగిన పనికాదు.

గాంధిమహాత్ముని జన్మదినోత్సవములు ఇంతకాలము నుండియు ఏటేట వచ్చెడివానవలె ప్రజాహృదయక్షేత్రములను పదునుచేయుచుండెను. ఆ జయంత్యుత్సవ పర్వములవల్ల ప్రజాజీవన స్రవంతి పొంగుచుండెను. అది ప్రవహించినంత మేరకు భూమిని సారవంతమొనర్చుచుండెను. మధ్యమధ్య ఆశీకలంకలు కూడా ఏర్పడినవి. అవి ఒండ్రుమట్టితో కూడిన ససారమైన సుక్షేత్రములు. కర్షకునకు వర్షమెట్లు హర్షము నొసగుచున్నదో మనజాతికి మహాత్ముని మహోపదేశ వృష్టి కూడా నూతనోజ్జీవన ప్రదమైనది. మహానదీ ప్రవాహమధ్యమం దేర్పడిన లంకల వలె ఆయనమూలముగా అనేక ఆశ్రమములు వెలసెను. ఆయన ఏ నూతన తేజమును మనకు ప్రసాదించెనో ఆ నూతన తేజము ఈ ఆశ్రమములనెడి జ్యోతిర్మయ కేంద్రములనుండి ప్రసరించుచున్నది. కాని యీ తేజమును యీ కేంద్రములయందే పరిమితమొనర్చుటవల్ల మహాత్ముని జ్ఞాన సారమును ప్రజా సామాన్యమునకుగాక కొలదిమంది ప్రియశిష్యులకే వశమొనర్చినట్లగును. దేశమునందు సగటు మొత్తంమీద నీతివర్తనము ఉచ్చస్థాయిలోనికి రావలెననియే దేశము కోరుచున్నది.

నేడు మనము బాధ్యతాయుత ప్రజాప్రభుత్వమును నిర్వహింప బూనుకొనియున్నాము. కాని, అందుకు అవసరమైన రాజకీయ వ్యవహారధోరణి మనకింకను పట్టువడలేదు. అధికారపదవులను వహించుటవల్ల మన సోదరదేశీయులకు మనము సేవచేయుటకు అవకాశమేర్పడినదని గ్రహించవలెను. అత్యధిక సంఖ్యాకుల అత్యధిక శ్రేయస్సుకు మనము కృషిచేయవలెను. అట్టినైపుణి నవలంబించుటకు బదులుగా, యీ అధికారపదవులు స్వలాభములను సాధించుటకు మంచి అవకాశములుగాను ఇతరులపై అధికారం చలాయించుటకును కొందరిని అభిమానించి ఆదరించుటకును మంచి అవకాశముగా భావించి ప్రవర్తించుట మన బాపూజీ ఉపదేశములను ఉల్లంఘించుట యగును. మహాత్ముని సద్బోధలను నిర్లక్ష్యము చేయుటగల్లను, వాటిని సవ్యముగా అనుసరించక పోవుటవల్లను అనేక రాష్ట్రములలో స్పర్థలు, పరస్పర విద్వేషములు కక్షలు ప్రబలమైనవి. అనురాగ పూరితమైన త్యాగధరితమైన ప్రజాసేవ యనెడి బుజుమార్గమును తప్పి మనమెట్లు నడుచుచున్నామో ఆ మహాత్ముని జన్మదినోత్సవ సందర్భమున మనకు స్ఫురణకు రాగలదు. ప్రాత్యక్షిమ రాజ్యాల సోదరజాతులవారి కందరకును మనము మార్గనిర్దేశకులమై శోభించుటకు బదులుగా పెడత్రోవల త్రొక్కిన మనము ఊబిలోదిగబడి దేశవారమగుదుము.

"గాంధీజీని అనుసరించుటలో కృతార్థులము కాలేదు"

రాజకోటకు సర్దారు పటేలు సందేశం

రాజకోట, అక్టోబరు 2: రాజకోటలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలని 11 ఏళ్ళక్రితం గాంధీమహాత్ముడు నిరశనం చేసిన రాష్ట్రీయశాలాద్వారా జరిగే గాంధీజీ 81 జన్మదినోత్సవాలకు సందేశం పంపుతు భారత ఉపప్రధాని సర్దారు వల్లభాయి పటేలు, "గాంధీజీని అనుసరించుటలో మనము కృతార్థులము కాలేదు. మనపై గొప్ప భారమున్నది," అన్నారు

సర్దారుపటేలు ఈ విధంగా సందేశం పంపారు:

"గాంధీజయంతి సుదినాన రాజకోటవద్ద సమావేశమైన నా మిత్రులకు, సహచరులకు శుభాకాంక్షలు. గాంధీజయంతి జరిపేటప్పుడు మనము ఏ ఆశయాలతో గాంధీజీ జీవించి మరణించినదీ స్మరించాలి. ఆయన నిర్యాణానంతరము ఈ విషయం స్మరించాము. గాని తిరిగి మనము మరచినట్లు కనిపిస్తున్నది. ప్రజలు తమ కష్టాలలో నుంచి బయటపడడానికి మాత్రమే ఆయన పేరు ఉచ్చరిస్తున్నారు. ఆయన అనుచరులుగా వుండే మహాభాగ్యం లభించిన వారిపై గొప్పభారమున్నది. నేడు దేశాన్ని ఆవరించివున్న అంధకారాన్ని చేతలతోనూ, మాటలతోనూ విడగొట్టి ప్రకాశం కలిగించవలసినవారు వీరే. ఆయనకు సన్నిహితులైనవారే ఈ పని చేయకపోతే ఇది మరెవరివల్లా కాదు; మనము ఆయనపట్ల బొల్లిమాటలు ఉచ్చరించామనీ, ఆయనపై గౌరవం ఉన్నట్లు నటించామనీ ఒప్పుకోవలసివుంటుంది. ఆయన మనపై వుంచిన ప్రేమవిశ్వాసాలకు అర్హులమని మనమందరము ఋజువు చేయవలసి వున్నది."

25 వేళ్ల శిశువు

గాంధీ గ్రాం, సెప్టెంబరు 30: మొన్న రాత్రి గ్రాంధీ గాం సింధియా కోలనీలో నూరిశెట్టి సింహాలక్ష్మి అనే ఆమెకు విచిత్రమైన ఆడశిశువు జన్మించింది. ఆ శిశువు యెడమచేతికి యేడువ్రేళ్లు, కుడిచేతికి ఆరువ్రేళ్లు, ఒక్కొక్క కాలికి ఆరేసివ్రేళ్లు ఉన్నవి. ముఖ సౌందర్యం అందరినీ దిగ్భ్రమగొల్పింది. ముఖం వెనుక భాగాన్ని పిట్లులేవు. చాలా మెత్తగా వుంది. ప్రసవించిన పదిహేను నిముషాలకే శిశువు మరణించింది.

కాంధిశీకు లందరకూ న్యాయం జరుగుతుంది

గాంధీజయంతి సందర్భమున ఆజాద్ హామీ

న్యూఢిల్లీ, అక్టోబరు 1: 'కాందిశీకుల ఆస్తివ్యవహారాల విషయంలో కులమత వివక్షతలేకుండా అన్ని వర్గాలవారికీ న్యాయంజరుగుతుంది' అని, మౌలానా అబుల్‌కలాం ఆజాద్ ఈవేళ గాంధీ జయంతి ఉత్సవముల సందర్భమున ప్రసంగించుతూ హామీయిచ్చారు.

'కాందిశీకుల ఆస్తులకు సంబంధించి ప్రభుత్వం అనుసరించుతున్న విధానాన్ని పలువురు పలువిధాల విమర్శించుతున్నారు. ఇటీవల కొంతమంది ముస్లిములు నన్ను కలుసుకుని, జూన్ 12 వ తేదీన ప్రభుత్వక ఆమలుజరిపినశాసనం తమకు నష్టదాయకమని నాతో చెప్పారు. ఇకపాకిస్థాన్‌నుంచి వచ్చినకాందిశీకులు చెబుతున్నదేమంటే ప్రభుత్వం తమ ఆస్తిపాస్తులను రక్షించే విషయంలోతగిన బలమైనచర్యలేవీ తీసుకోవటం లేదంటున్నారు'

'ఈ సమస్య చాలాక్లిష్టమైన సమస్య; పాకిస్థాన్ ఏవిధమైన ఒడంబడికకూ అంగీకరించక ముందిచరవటం కారణంగా ఇక్కడి కాందిశీకులకు సహాయకరంగానూ, పాకిస్థాను దిగివచ్చేటందుకు అనువుగానూ, భారతప్రభుత్వం కొన్ని తాత్కాలికచర్యలకు పూనుకోవలసి వచ్చింది. ఈ విషయాన్ని యెవ్వరూ విస్మరించకూడదు.

భారతప్రభుత్వం యేదిచేసినా అన్ని వర్గాలవారికీ న్యాయంజరగాలనే సూత్రాన్ని దృష్టిలో వుంచుకుంటుందిగాని ఏ ప్రత్యేకవర్గానికీ లాభంకలుగజేయటానికి ప్రయత్నించదు. ప్రభుత్వం ఈ విషయమై యే విధమైన ఉపేక్షనూ వహిస్తుందని శాంతికి లేక్కయా అనుకోరాదు ముస్లీములందరికీ నొక విజ్ఞప్తి చేస్తున్నాను. మీపక్షాన్యాయాన్ని కలిగించకుండా ప్రభుత్వం మీయెడల అక్రమంగా ప్రవర్తించుతుందని యెవ్వరూ అనుకోకండి.

'మూడు సంవత్సరాల నాటికీ యిప్పటికీ ప్రజలలో చాలా వ్యత్యాసం కనుపించుతోంది. పూర్వం సర్వులూ దేశాభ్యుదయం దృష్టితో కలిసికట్టుగా పని చేశాం. కాని స్వాతంత్ర్యం లభించినఅనంతరం, దేశాభ్యుదయానికంటే స్వలాభాలను ముందు చూసుకుంటున్నాం.

'ఆహారసమస్య, కాందిశీక సమస్య నేడు ప్రభుత్వాన్ని తుంగదీస్తున్న పెద్ద సమస్యలు. స్వలాభాపేక్షలను వర్జించి కృషిచేస్తేనేగాని ఈ సమస్యలను మనం సాధించలేము.

'పెద్దపెద్ద పెట్టుబడిదారులంతా తమ డబ్బుసర్వం ఖజానాలలో దాచుకున్నామనం. మనం ఈ సమస్యలను పరిష్కరించి తీరగలమని నాకు సంపూర్ణ విశ్వాసం వుంది. ప్రజాబాహుళ్యం తమబాధ్యతలను గుర్తించితీరాలును.

'మహాత్ముని దివ్యసందేశాలను మనసం చేసుకుంటూ మనం యేటేటా గాంధి జయంతి ఉత్సవాలు జరుపుకుంటూ వుండాలి' అన్నారు.

ఈ ఉత్సవ సందర్భంలో దీపాద్యలంకారాలు చక్కగా యేర్పాటు చేశారు. మహాత్ముని రచనలు వగైరా ప్రదర్శనం యేర్పాటు చేశారు. కావ్యగోష్ఠి, సినిమా ప్రదర్శనంకూడా జరిగినై. సూత్రయజ్ఞం కూడా యేర్పాటు చేశారు.

అనంతపురం పురపాలక సంఘ సమావేశం

అనంతపురం, సెప్టెంబరు 30: అనంతపురము మునిసిపల్ కౌన్సిల్ సమావేశము మొన్న ఛేర్మన్‌గారి అధ్యక్షతను జరిగినప్పుడు ప్రభుత్వమువారు ఏర్పాటుచేయదలచిన మార్కెటింగు కమిటీకి పి. జి. కొండప్పగారు మునిసిపాలిటీ తరఫునసభ్యులుగా ఎన్నుకోబడిరి.

రేడియో ప్రోగ్రాములు

అక్టోబరు 4 వ తేది మంగళవారం

మద్రాసు (ఎ)

ఉ. 7-30 కె. ఎస్. కృష్ణ పాట. 8-15 ఉదయసంగీతం రికార్డులు. 8-30 మద్రాసు (బి) వలె. మ 12-30 పంథకోణం బి చక్రపాణి పాట. 1 మద్రాసు (బి) వలె 1-40 సినిమా సంగీతం రికార్డులు. 2-15 మద్రాసు (బి) వలె 2-45 కదంబం ఫిల్మ్ రికార్డులు 4-0 మద్రాసు (బి) వలె. 4-30 పాశ్చాత్య సంగీత రికార్డులు. సా 5-30 చిత్రూరు వి. సుబ్రహ్మణ్య ఫిడేలు 6-20 ఎస్. రామనాథన్ పాట. 7-30 గీతమంజరి రికార్డులు. 7-45 మధుర మురియప్పస్వామి పాట. 9-30 మద్రాసు (బి) వలె. 10-0 వాద్య సంగీతం రికార్డులు.

మద్రాసు (బి)

ఉ 7-15 చూడామణి రికార్డులు. 7-45 మద్రాసు (ఎ) వలె, 8-30 పి. ఎస్. పద్మావతి పాట. మ 12-30 మద్రాసు (ఎ) వలె. 1-0 మహిళామండలి. విమల భారతి కవికొండలరాయం. మహనీయుల జాబులు. తాహా5 ప్రసంగం శ్రీమతి గోపాలరెడ్డి లారన్యాసీసు అందచందం. ప్రసంగం 2-15 వీణాయుగళం ఎం. వెంకట్రామన్ ఎం. శ్రీనివాసన్. 2-45 మద్రాసు (ఎ) వలె. 4-0 ఎస్. రాజలక్ష్మి పాట. 4-30 మద్రాసు (ఎ) వలె. సా 5-30 మద్రాసు (ఎ) వలె. 6-30 గ్రామస్థుల కార్యక్రమం శుద్ధబ్రహ్మపరాత్పర బృందగానం. మన సాహిత్యములో భూగోళపరిజ్ఞానము. రఘుమహారాజదండయాత్ర. ప్రసంగం విశేషాలేమిటి ప్రకటనలు ధరలు జాతావరణ వివరాలు. మన ఆహార సమస్య. సమస్యాకారణములు. ప్రసంగం తిల్లిభూదేవి ప్రబోధగేయం. 7-45. మద్రాసు (ఎ) వలె. 9-30. మన క్కాల్ ఎస్. వరదరాజయ్యర్ పాట. 10. మద్రాసు (ఎ) వలె.

విజయవాడ

ఉ. 7-15 రాజం పుష్పవనం రికార్డులు. 7-30 జి. సురమూర్తి, నాదస్వరం. 8-15. విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా. 8-30. సరస్వతుల వెంకటరావు. పాట. మ. 1. తారాపథం రికార్డులు. 1-40. వాద్యసంగీతం రికార్డులు. 4. చిత్రవాణి రికార్డులు. సా. 5-30. జి. సురమూర్తి, నాదస్వరం. 6-20. సూర్యకుమారి రికార్డులు. 6-30. గ్రామస్థుల కార్యక్రమం. (మద్రాసునుండి.) 7-30. నరుమంచి నరసింహమూర్తి, పాట. 7-45. ఇద్ ఉజ్ జుహా ప్రసంగం. 8. అభినవ సారంగధర. రూపకం, రచన, గుడిపాటి వెంకటచలం. 8-30. సరస్వతుల వెంకటరావు పాట. 9-15. విశ్వ విద్యాలయాలపై ఆంగ్ల ప్రసంగం. 9-30. చిత్రవాణి, ఫిల్మ్‌రికార్డులు.

హైద్రాబాద్

ఉ. 7-30. శ్రీమద్భగవద్గీత్, పండిట్ రామనిజాన్ శర్మ. 7-45. ధవనీసింగ్, భజన్. 8-20. శ్రీమద్భగవద్గీత్. కె. వి. ఎస్. శాస్త్రి. 9-15. దీనానాథ్. శాస్త్రీయ సంగీతం మ 12-30 రాధేశ్యాం రికార్డులు 1 నవోదయం రికార్డులు 1-40 చిత్రవాణి రికార్డులు సా. 5 మహిళా మండలి తెలుగు నాట్యదేశ స్త్రీలు (1) గ్రేట్ బ్రిటన్ ప్రసంగం ఆర్. పద్మావతి పేరంటం శారదాంబ, రత్నకరాంబ, భానుమతి సూర్యకాంతమ్మ కావ్యపఠనం భారతంనుండి పి లలితాదేవి. గీతావళి ఎన్. జానకీబాయ్ మీ ఉత్తరం అందింది. 6-45 ధవనీ సింగ్ భజన్ 6-30 గ్రామస్థుల కార్యక్రమం తెలుగు అధికాహారోత్పత్తి (2) మంచి విత్తనాలు వివిధ రకాల పంటలు ప్రసంగం బి. వి. రమణరావు హాస్య గీతాలు రికార్డులు ద్విపద కావ్య పఠనం 'ఎడబాటు' రికార్డులతో కూర్చిన కథ. విశేషాలు, భూమ్యాదాయ పద్ధతి తెలుగు ప్రసంగం 7-55 ధవనీసింగ్ భజన్ 8-30 'విధివిరోధం' తెలుగు రూపకం రచన ముతుకుపల్లి ప్రసాద రావు 8-50 పి. కప్పస్వామి ఫిడేలు 9-15 షాజహాన్ బాయ్ దాద్రా 9-25 దీనానాథ్ దాద్రా గీత్ 9-55 ఈద్ కె. కుర్బాన్ 10-25 దీనానాథ్ గీత్ ఘజల్ 10-45 షాజహాన్ బాయ్ దాద్రా ఘజల్.

డాక్టరుకు బాగా తెలుసు. అతని సలహా అనుసరించుము. అమోఘమైన దగ్గు నివారిణి టుసనాల్ వాడుము.

TUSSANOL
COUGH SYRUP
REGISTERED TRADE MARK
T1

దీపావళి స్పెషల్ అపరు రు 20,000 గెలవండి

గవర్నమెంటు రిజిస్టర్డు 642. పోటీ నెం 40

మద్రాసు, ప్రెసిడెన్సీ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్‌లో డిపాజిటుచేసిన సీల్డు సొల్యూషనుతో సమానంగా వుండేట్లు అంతా సరియైన సొల్యూషనులు పంపువారికి మొదటి బహుమతి రు 12,000 లు, మొదటి రెండువరుసలు సరిగా పంపినవారికి రెండవ బహుమతి రు 4,500/-లు, మొదటి వరస సరిగా పంపినవారికి మూడవ బహుమతి రు 2,000/-లు, మొదటి రెండు నెంబర్లు సరిగా పంపినవారికి నాల్గవ బహుమతి రు 1,000/- ఎక్స్‌ట్రా ఎంట్రీలు పంపినవారికి అయిదవబహుమతి రు 500/-లు యివ్వబడును.

ఆఖరు పోస్టింగు తేదీ 15-10-49. ఫలితములు 25-10-49

86

ప్రతివరుసా, అడ్డంగాను నిలువుగాను మూలగాను మూడేసి మొత్తం 86 వచ్చేటట్లు ఈ గడులలో 14 నుండి 29 వరకు అంకెలు వాడవలెను. ఒకసంఖ్య ఒకేసారే వాడవలెను. ప్రతివరుసకు సింగిల్ ఎంట్రీ రు 1/- ప్రతి ఆరు ఎంట్రీలకు రు 5/-లు మాత్రం. రూల్సు: పాదా కాగితముమీద ఎన్ని ఎంట్రీలైనా తగిన రుసుముతో పంపవచ్చు. రుసుములు మణి ఆర్డరుగా గాని ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగా గాని పంపవలెను. మణి ఆర్డరు రశీదులు, ఎంట్రీలతో పంపవలెను. ఫలితములకు స్వంతఅడ్రసు, వ్రాసి బిళ్ళలు అంటించిన కవరు పంపవలెను. రుసుములు చెల్లించని ఎంట్రీలు చెల్లవు. రు 30,000 లకంటె తక్కువ వసూలయితే, దామాషాగా ఒక్కొక్క బహుమతి తగ్గించబడును. ఈ పోటీ గురించిన అన్నివిషయాల్లో మేనేజరు తీర్పుభాయము న్యాయబద్ధము. ఈ నిబంధనలకు లోబడువారే ఎంట్రీలు పంపవలెను.

నం. 86 కి సొల్యూషన్			
మొత్తము 78			
20	19	16	23
13	26	25	14
27	12	15	24
18	21	22	17

మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపవలెను.

ప్రభాత్ ట్రేడింగ్ కంపెనీ, (A M)
16, సుంకురామ చెట్టి వీధి
మదరాసు 1.



స్థాపన 1906

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీ, లిమిటెడ్

హెడ్ ఆఫీసు: 9 లాల్‌బజారు, మెర్కంటైల్ బిల్డింగ్స్, కలకత్తా.

విజయవాడ ఆఫీసు: బిపెంటురోడు, విజయవాడ. మద్రాసుఆఫీసు: 334 తంబుచెట్టివీధి, జి.టి.మద్రాసు హైదరాబాద్ ఆఫీసు: 1101 సుల్తాన్‌బజార్ హైదరాబాద్ (దక్కన్.) మధుర ఆఫీసు: వెస్టులపర్ స్ట్రీట్, మధుర. మైసూరుస్టేట్ ఆఫీసు: 2/3 సిల్వర్ జూబిలీ, పార్కురోడ్, బెంగుళూరునిటి.

పరేషన్ యొక్క సత్ఫలితము వ్యాధి కుదురుటయే గాక త్వరితముగా స్వస్థత చెందుట యందు ఆధార పడి యున్నది. పోయిన బలమును త్వరగా చేకూర్చుటకు మానవ శరీరమునకు అధిక పోషణ అవసరము. దాని విటమిను, లోహ పదార్థములకు ధన్యవాదములు. త్వరితముగా స్వస్థత చెందుటకు కావలసిన ఆ అధిక పోషణను "నెస్టోమాల్టు" ఒసగును.



ఉచితముగా పంపబడు పుస్తకము కోసమై వ్రాయుడు:—
నెస్లే ప్రొడక్ట్సు (ఇండియా) లిమిటెడ్, పోస్టు బాక్సు 180, మదరాసు.